మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక




Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 90 | ఆదివారం 16 మార్చి 2025 | ఆదివారం 30 మార్చి 2025 | వెల : 2-00




## ఎత్తిన పసుపు జెండా దించని

# సైన్యమే మన బలం!

- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**స్వర్ణసాగరం అమరావతి:**
పసుపు జెండా మనకు ఎమోషన్%ా%43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు -

మిగతా3లో




# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

- సంక్షేమానికి మారుపేరు టీడీపీ
- రాజకీయ కక్షలకు నేను దూరం
- తప్పు చేసిన వారి తాట తీస్తా
- టీడీపీ ప్రాంతీయ పార్టీ కాదు
- జాతీయభావాలున్న దేశభక్తి పార్టీ
- పార్టీకి వారసులం.. పెత్తందారులం కాదు
- కార్యకర్తల త్యాగం గుర్తుపెట్టుకుంటా
- రాష్ట్రంలో సంపద పెంపుపై దృష్టి పెట్టాం
- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో చంద్రబాబు వ్యాఖ్యలు



**స్వర్ణసాగరం అమరావతి,**
టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ అన్నట్టు నడిచేవని, అప్పటి వరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా, ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశానికి సంక్షేమ పథకాలను పరిచయం చేసిందే టీడీపీయేనన్నారు. తెలుగువారు ఉన్నంత వరకూ పార్టీ ఉంటుందని తెలిపారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు చంద్రబాబు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలూ అందరం పార్టీకి వారసులమేగానీ పెత్తందారులం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. "ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత అని రాయాల్సిందే. భావితరాల భవిష్యత్తు గురించి ఆలోచించి వారికి అండగా నిలిచిన పార్టీ ఇది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తేవడమే నా లక్ష్యం. మొన్నటి ఎన్నికల్లో అన్ని వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో బాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం" అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**జాతీయస్థాయిలో మనదే కీలక పాత్ర**

"టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు, జాతీయభావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. మనం యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేశాం. ఎన్డీయే 1, ఎన్డీయే 2, అలాగే ప్రస్తుతం కేంద్రంలో టీడీపీదే కీలకపాత్ర. దేశంలో మరే పార్టీకీ దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేశాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఈనాడు తెలంగాణ నిలిచింది." –

మిగతా3లో



# టీడీపీలో వారికి సముచిత స్థానం..

- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలి
- దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ
- తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ
- తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానం

**స్వర్ణసాగరం ఢిల్లీ:**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం –

మిగతా3లో



# ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు

# భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



# 'స్థానిక 'సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?'



- ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని
- వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నా
- వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున

**స్వర్ణసాగరం తాడేపల్లి**
స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని ప్రశ్నించారు మేరుగ. ఈరోజు(శనివారం) తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మేరుగ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై -

మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు

**ముంబై :** దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్–10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది. భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది. రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు. సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది. ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని'



హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.

రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జ్యూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.

భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. 2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపారవేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. ఓఇఎఒ కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

## అవినీతి ఆరోపణల కేసు.. 16 ఏళ్ల నిరీక్షణ..

# నిర్దోషిగా హైకోర్టు మాజీ జడ్జి

**చంఢీగఢ్:** అదొక పదహారేళ్ల క్రితం కేసు.. అందులోనూ హైప్రొఫైల్ కేసు. ఒక జస్టిస్ తనను తాను నిర్దోషిగా నిరూపించుకోవడానికి సుదీర్ఘకాలం వేచి చూసిన కేసు. హర్యానా జడ్జిగా పని చేసిన జస్టిస్ నిర్మలా యాదవ్.. భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే కేసు. అయితే ఆ కేసు సుదీర్ఘంగా విచారణ చేసింది సీబీఐ. చివరకు ఆ కేసులో నిర్మలా యాదవ్ ఎటువంటి తప్పుచేయలేదని తేలడంతో ఆమెకు బిగ్ రిలీఫ్ లభించింది. తాజాగా సీబీఐ కోర్టు.. ఆమెను నిర్దోషిగా తేల్చి తీర్పును వెలువరించింది. 2008 జరిగిన ఈ కేసులో తీర్పు తనకు అనుకూలంగా రావడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. విచారణలో భాగంగా ఈరోజు(శనివారం) సీబీఐ కోర్టుకు హాజరైన ఆమె.. తీర్పు తర్వాత మాట్లాడారు. తనకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని, అందుకే ఇంతకాలం ఓపిక పట్టిన దానికి ప్రతిఫలం లభించిందన్నారు.

**ఒక జడ్జికి ఇవ్వబోయి.. మరొక జడ్జికి క్యాష్ డెలివరీ**

ఆ ఇద్దరు జడ్జి పేర్లు ఇంచుమించు ఒకే మాదిరి ఉంటాయి. ఒకరు నిర్మలా యాదవ్ అయితే మరొకకే నిర్మలాజిత్ కౌర్.



అయితే హర్యానా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సంజీవ్ బన్సాల్ క్లర్క్.. ఓ రూ. 15 లక్షల నగదును ప్యాక్ చేసుకుని నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు విచారణలో తేలింది. తాను ఇవ్వాల్సింది జస్టిస్ నిర్మలాజిత్ కౌర్ కని కాకపోతే పొరపాటున జస్టిస్ నిర్మలా యాదవ్ ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు ఆ ప్యాక్ తీసుకెళ్లిన అప్పటి క్లర్క్.

**రోజుల వ్యవధిలో ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు**

ఈ కేసుకు సంబంధించి 2008, ఆగస్టు 16వ తేదీన ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఆ తర్వాత మళ్లీ ఓ కీలక మలుపు తీసుకుంది. అప్పటి యూనియన్ టెర్రిటరీ జనరల్ ఎస్ఎఫ్ రోడ్రిగ్స్ ఆదేశాలతో ఆ కేసును సీబీఐకి బదిలీ చేశారు. దాంతో 12 రోజుల వ్యవధిలో సీబీఐ మరొక ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

**2009 జనవరిలో సీబీఐ విచారణ ప్రారంభం**

జస్టిస్ నిర్మలా యాదవ్ పై వచ్చిన అవినీతి ఆరోపణల్లో దర్యాప్తు చేపట్టేందుకు తమకు అనుమతి కావాలంటూ పంజాబ్, హర్యానా హైకోర్టుకు విజ?ప్తి చేసింది సీబీఐ. దీనికి అనుమతి లభించడంతో జస్టిస్ నిర్మలా యాదవ్ పై విచారణ చేపట్టింది సీబీఐ. 2011లో ఆమెపై చార్జిషీట్ నమోదు చేసింది సీబీఐ. దీనిలో భాగంగా మొత్తం 84 మంది సాక్షులను పేర్లను నమోదు చేసింది. ఇందులో 69 మందిని విచారించిన సీబీఐ.. ఈ ఏడాది ఫిబ్రవరిలో 10 మంది సాక్షులను తిరిగి విచారించడానికి హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలోనే 10 మంది కీలక సాక్షులను మళ్లీ విచారించారు. చివరకు ఆ రూ. 15 లక్షల కేసులో జస్టిల్ నిర్మలా యాదవ్ పాత్ర ఏమీ లేదని తేలడంతో ఆమె నిర్దోషిగా నిరూపితమయ్యారు.


# అదృశ్యమవుతున్న బస్టాప్‌లు

సిలికాన్ సిటీ బెంగళూరులో వింత ఘటన జరిగింది. ఎప్పుడూ జనాలతో రద్దీ ఉండే ఓ బస్టాప్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయింది. హఠాత్తుగా ఇలాంటి విచిత్రమైన ఘటన జరగడంతో రోజూ అక్కడొచ్చి బస్సెక్కే ప్రయాణీకులు ఆశ్చర్యపోతున్నారు. రోడ్డుపై బస్టాండ్ కనిపించకుండా పోయిందని తెలిసి నోరెళ్లబెడుతున్నారు. ఇందుకు కారణమేంటో తెలియక భయాందోళనలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎందుకంటే కేవలం ఒక్క బస్టాప్ మాత్రమే కాదు. సిటీలో చాలాచోట్ల బస్టాండ్లు ఒకదాని తర్వాత మరొకటి మాయమైపోతున్నాయి మరి.

**బస్టాండ్లనే ఎత్తుకెళ్తున్నారు..**

చాలా ప్రాంతాల్లోలాగే బెంగళూరు కూడా బైక్ దొంగతనాలు, పిక్ పాకెటింగ్, ఇళ్లలో దొంగతనాలు సర్వసాధారణంగా జరుగుతుంటారు. కానీ, ఇప్పుడా జాబితాలోకి బెంగళూరు లోని బస్ స్టాప్ కూడా చేరింది. విచిత్రంగా బస్టాండ్లపై కన్నేసారు బెంగళూరు దొంగలు. కార్పొరేషన్ నిర్మించిన అనేక బస్ షెల్టర్లను ఒకటొకటిగా లేపేస్తున్నారు. నిత్యం జనాలతో నిండి ఉండే ప్రాంతాల్లో ఈ దొంగతనాలు చోటు చేసుకోవడమే అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ వరస బస్టాప్ దొంగతనాలపై కార్పొరేషన్ చీఫ్ కమిషనర్ తుషార్ గిరినాథ్‌కు, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ దయానంద్‌కు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన బస్ షెల్టర్ల విషయమై త్వరగా దర్యాప్తు చేయాలని కోరారు.

**తొలి హైటెక్ బస్ స్టాప్ మాయం..**



విజయనగరంలోని గోవిందరాజనగర్ వార్డులో అనేక బస్ స్టాప్‌లు అదృశ్యమయ్యాయి. లేఅవుట్ లోని 14వ కూడలిలో సర్వజ్ఞ స్కూల్ ముందు ఉండే బస్ షెల్టర్ కూడా మాయమైంది. ఈ బస్ షెల్టర్‌ను ఐదు సంవత్సరాల క్రితం రూ. 16 లక్షల రూపాయల ఖర్చు చేసి నిర్మించారు. నగరంలో నిర్మించిన మొట్టమొదటి హైటెక్ బస్ షెల్టర్‌గా కూడా ఇది ప్రసిద్ధి పొందింది. ఈ స్టేషన్ గుండా ప్రతిరోజూ దాదాపు 200 బస్సులు తిరుగుతాయి. ఎప్పుడు ప్రయాణీకులతో రద్దీగా ఈ బస్టాప్ దాదాపు నెల రోజుల క్రితం అకస్మాత్తుగా అదృశ్యమైంది. విలువైన కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, ఇనుప వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అదేవిధంగా, ఆదిచుంచనగిరి ఆట స్థలం సమీపంలోని మరో రెండు బస్ షెల్టర్లు కూడా కనిపించకుండా పోయాయి. బస్టాండ్లు లేకపోవడంతో ప్రయాణీకులు ఎండకు, వానకు నిలబడుతూ తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు..



**న్యూఢిల్లీ:** సముద్ర గర్భం నుంచి ఖనిజాలను వెలికితీసే 'ఆఫ్‌షోర్ మైనింగ్'ను వ్యతిరేకిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్ తీరప్రాంతాల వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించాలన్న కేంద్ర నిర్ణయాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని, ఆఫ్‌షోర్ మైనింగ్ బ్లాక్‌లకు టెంటర్లను తక్షణమే రద్దు చేయాలని రాహుల్ విజ్ఞప్తి చేశారు. ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీరప్రాత ఎకోసిస్టమ్ దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధికి గండిపడుతుందంటూ కోస్తాతీరంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న వివిధ వృత్తుల వారు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రైల్వే టికెట్ కౌంటర్‌లో కొన్నా..
## ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకోవచ్చు




రైల్వే టికెట్లను.. రైల్వే కౌంటర్లలో కొనుగోలు చేస్తే ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా లేదా 139కి కాల్ చేసి రద్దు చేసుకోవచ్చు. అయితే టికెట్స్ క్యాన్సిల్ చేసుకున్న తరువాత రీఫండ్ కోసం రిజర్వేషన్ కేంద్రానికి వెళ్లాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ కొత్త చొరవ వల్ల ప్రయాణికులు తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి ప్రత్యేకించి స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇది లక్షలాది మంది రైలు ప్రయాణికుల సమయాన్ని ఆదా చేస్తుందని అన్నారు. ఈ–టిక్కెట్లకు బదులుగా కౌంటర్ల నుంచి వెయిటింగ్ టిక్కెట్లు కొనుగోలు చేసిన ప్రయాణీకులు రైలు బయలుదేరే ముందు స్టేషన్‌కు వెళ్లి టిక్కెట్లను రద్దు చేసుకోవాలా?.. అని బీజేపీ ఎంపీ మేధా విశ్రామ్ కులకర్ణి అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ పై విధంగా సమాధానం ఇచ్చారు. గతంలో ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, డబ్బు వాపసు తీసుకోవడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి వచ్చేది. దీనికోసం ప్రయాణికులు సమయాన్ని వృధా చేయాల్సి వచ్చేది. కొత్త ఆన్‌లైన్ టిక్కెట్ రద్దు వ్యవస్థ భారతీయ రైల్వే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ప్రక్రియను చాలా సౌకర్యవంతంగా ఉంటుంది.

## భారీ ఎన్‌కౌంటర్..



**రాయ్‌గఢ్:** మరో భారీ ఎన్‌కౌంటర్‌తో ఛత్తీస్‌గఢ్ ఉలిక్కిపడింది. సుక్మా జిల్లాలో ఈ ఉదయం ఎదురు కాల్పులు చోటు చేసుకోగా.. ఇప్పటిదాకా 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. సుక్మా–దంతేవాడ సరిహద్దులో ఉప్పనల్లి వద్ద గోగుండ అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లింది. ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనపర్చుకున్నారు. ఘనటలో ఇద్దరు జవాన్లకు గాయాలైనట్లు అధికారులు ప్రకటించారు. అయితే కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. అధికారికంగా ధృవీకరణ కావాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ పర్యవేక్షణలో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే.. గత మూడు నెలల్లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 100 మంది దాకా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టడం గమనార్హం. ఈ ఏడాది జనవరిలో భద్రతా సిబ్బందిని లక్ష్యంగా మావోయిస్టులు జరిపిన దాడుల్లో ఎనిమిది మంది మరణించారు. అదే నెల చివర్లో.. కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఫిబ్రవరిలో బీజాపూర్ జిల్లాలోనే జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు.

బీజాపూర్–దంతెవాడ సరిహద్దుల్లోని.. గంగలూరు పరిధి ఆండ్రి దండకారణ్యంలో మార్చి 20వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది మావోయిస్టులు, ఓ డీఆర్జీ జవాన్ రాజు మరణించారు. అదే రోజున కాంకేర్ జిల్లా(%ఖుఅనివతీ జుఅఫెశీబత్‌వతీ%) ఛోటెబేథియా కోరోస్కోడో గ్రామంలో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.

మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్(%ాజూవతీఫ్‌ఱశీఅ ఖుస్తుతీ%) పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇప్పటికే జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో.. ఆపరేషన్ కగార్ చర్యను ఖండిస్తూ మావోయిస్టులు స్పందించారు. మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటీ అధికార ప్రతినిధి మోహన్ పేరిట ఓ లేఖ విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ దాడులతో 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మావోయిస్టులు, ఆదివాసీలను కలిపి మొత్తం 78 మందిని హతమార్చారని అందులో పేర్కొన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు ఏయే ప్రాంతాల్లో, ఎప్పుడు ఎన్‌కౌంటర్లు జరిగాయి.. ఎంతమంది చనిపోయారు.. వారి వివరాలను తెలుపుతూ మావోయిస్టు పశ్చిమ బస్తర్ కమిటీ అధికార ప్రతినిధి మోహన్ లేఖను విడుదల చేశారు. పోరాటం విషయంలో రాజీపడబోమని వెల్లడించారు. మావోయిస్టుల ప్రభుత్వ హత్యలను ఖండిస్తూ ఏప్రిల్ 4వ తేదీన బీజాపూర్ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. ఈ లేఖ విడుదలైన మరుసటిరోజే మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం.

# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

-మొదటిపేజీ తరువాయి

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం**

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్**

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ - దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ - తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!**

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్ లేకుండా పోయారు.

**అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం**

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

**పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం**

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది.

**కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం**

తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

**పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా**

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

**రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు**

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి,

# ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నా...

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా... టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

“2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు” అని చంద్రబాబు పేర్కొన్నారు.



తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా...
తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా...
తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా...
తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా...
ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా..
రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా...
సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. .. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా... అని, దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని, ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి.. తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నానని.. ‘జై తెలుగుదేశం...జోహార్ ఎన్టీఆర్’ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సూర్యలంక బీచ్ కు మహర్దశ

**ఒంగోలు :** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి 97.52కోట్లు కేటాయించింది. రాష్ట్ర పర్యాటక శాఖ టూరిజం సమర్పించినడీపీఆర్ కు అనుగునంగా ఈ నిధులు కేటాయింపు జరిగింది. సూర్యలంక కు వచ్చే పర్యాటకులు ప్రపంచ స్థాయి పర్యాటక అనుభూతిని పొందేలా ఈ నిధులు ఖర్చు చేస్తామని రాష్ట్ర పర్యాటకమంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ నిధుల్లో పర్యాటకానుభూతిని మెరుగుపరచడానికి, కొత్త అంశాలను రూపొందించేందుకు ?15.43 కోట్లు, షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధికి ?4.37 కోట్లు, స్థి పర్యాటక వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం ?7.76 కోట్లు ఖర్చు చేస్తారు. అలాగే బ్యాక్ వాటర్ కోసం ?11.69 కోట్లు, సూర్యలంక ఎక్స్ పీరియన్స్ అభివృద్ధికి ?19.36 కోట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ?18 కోట్లు వినియోగించనున్నారు.ఇంతకు ముందే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 172.34 కోట్లు మంజూరు చేసింది. ఈ ఆమోదంతో, ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం నిధులు ?269.86 కోట్లకు చేరాయి.బాపట్ల జిల్లా సూర్యలంకలోని బీచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. కొత్త రాజధాని అమరావతికే కాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కూడా సమీపంలో ఉన్న బీచ్ సూర్యలంక. హైదరాబాద్ నుంచి 320 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. ఇప్పటికే ఉన్న అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేను నర్సరావుపేట వద్ద నుంచి బాపట్లతో కలిపేలా మరో నాలుగు వరుసల హైవేకు ఈ మధ్యనే ఆమోదం తెలిపారు. అది పూర్తైతే... హైదరాబాద్ నుంచి నేరుగా బీచ్‌కు ఫోర్‌లేన్ జాతీయ రహదారి వచ్చేస్తుంది. కోస్తా జాతీయ రహదారిని ఇప్పటికే డవలప్ చేశారు. ఇక బాపట్ల బీచ్ కేవలం సముద్ర తీరం మాత్రమే కాదు. దీంట్లోకి ఓ కెనాల్ కూడా కలుస్తుంది. దాంతో బ్యాక్‌వాటర్ టూరిజం ను కూడా డవలప్ చేయొచ్చు.అమరావతికి సముద్రతీరాన ఉన్న ప్రధాన అట్రాక్షన్ సూర్యలంక. ఇప్పటికే ఇక్కడ టూరిజం శాఖ హరిత రిసార్టులు నిర్వహిస్తోంది. ఇది కాకుండా కొన్ని ప్రైవేట్ రిసార్టులున్నాయి. సూర్యలంకను గ్లోబల్ ఐకానిక్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంలో భాగంగా స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ పథకం కోసం 101కోట్లకు డీపీఆర్ ఇచ్చింది. ఇందులో బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయడం, లాండ్ స్కేపింగ్, ఫ్లోటింగ్ రెస్టారెంట్, సైక్లింగ్ జాగింగ్ ట్రాక్ ల అభివృద్ధి, సెయిలింగ్ క్లబ్ వంటి అంశాలున్నాయి. బీచ్‌లో ఐకానిక్ ధ్యానమందిరం కన్వెన్షన్ సెంటర్‌ను కూడా ప్రతిపాదించారు. బీచ్‌లో కలిసే కాలువపైన హౌస్ బౌటింగ్, ఫ్లాటొంగ్ రెస్టారెంట్ ను ప్రపోజ్ చేశారు. ఇది కాకుండా సూర్యలంక సమీపంలో ప్రైవేట్ భాగస్వామ్యంలో 650కోట్లతో ఫైవ్ స్టార్ హోటళ్లు, రిసార్టులు వస్తున్నాయని కూడా డీపీఆర్‌లో పేర్కొన్నారు.స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ చేపట్టిన ఒక పర్యాటక అభివృద్ధి కార్యక్రమం. ఇది స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కి కొత్త రూపం, దీని ద్వారా దేశీయ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడం, స్థానిక ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం, రోడ్లు, హోటళ్లు, పార్కింగ్, సమాచార కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించడం, భారతీయ సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను ప్రోత్సహించడం వంటివి ఈ ప్రాజెక్టులో చేపడతారు. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రత్యేకంగా సమగ్ర పర్యాటక ప్రణాళికపై దృష్టి సారిస్తుంది. ఇందులో రూరల్, ఎకోటూరిజం, ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది.

## టీడీపీలో వారికి సముచిత స్థానం..



-మొదటిపేజీ తరువాయి

కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

**జాతీయ రాజకీయాల్లో టీడీపీది కీలక పాత్ర: లావు శ్రీకృష్ణదేవరాయలు**

ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## ‘స్థానిక ‘సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?’

-మొదటిపేజీ తరువాయి

కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ‘ స్థానిక సంస్థల్లో జరిగిన అక్రమాల్లో ఎలక్షన్ కమిషన్ ఎందుకు మౌనం వహిస్తోంది. ఈసీ మౌనం ప్రజాస్వామ్యానికి చేటు. మున్సిపల్ ఉప ఎన్నికల సమయంలో కూడా అక్రమాలు జరిగాయి. అక్రమాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణం. దాడులు, దౌర్జన్యాలు చేసినా ఈసీ ప్రేక్షక పాత్ర వహించడం సరిదాదు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి’ అని మేరుగ కోరారు.

## సమాజ సేవే లక్ష్యంగా టిడిపి ఆవిర్భావం

## ఎస్ సి వి నాయుడు



స్వర్ణసాగరం - శ్రీకాళహస్తి

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శ్రీకాళహస్తిలోని మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు స్వగృహంలో వైభవంగా జరిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎస్సివి నాయుడు టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవి నాయుడు, సత్రవాడ మునిరామయ్య పుష్పమాలలు వేసి, పూజలు నిర్వహించి ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి, ఎన్టీఆర్ అమర్ రహే, చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ ఎన్టీ రామారావు సమాజంలోని రుగ్మతలను గుర్తించి సమాజ సేవే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చి పేదలకు గూడు కూడు గుడ్డ కల్పించి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి, అభివృద్ధి కార్యక్రమాలతో తెలుగుజాతి ఖ్యాతి నీ ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ప్రగ్గాలను చేపట్టి ఎన్నో ఆటుపోటాలు ఎదుర్కొంటూ పార్టీని నిలబెట్టిన ఘనత బాబుకి తగ్గుతుందన్నారు. పాలనలో టెక్నాలజీని మేలవించి అభివృద్ధి సంక్షేమాలతో అప్పులు ఊబిలో కూలిపోయిన తెలుగు రాష్ట్రానికి పూర్వ వైభవం చేకూరుస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వం ఆదర్శనీయమన్నారు. నారా లోకేష్ పార్టీ కోసం సమాజ హితం కోసం పని చేస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని స్వార్థరహితంగా పార్టీ కోసం సమాజం కోసం పనిచేద్దామని ఎస్సివి నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్ర వాడ మునిరామయ్య, టిడిపి నాయకులు ఎస్సీ వి దిలీప్, నారాయణ యాదవ్, ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్‌లు అంజూరు సుధాకర్, ప్రసాద్ నాయుడు, సర్పంచ్ బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు, మాజీ ఎంపీటీసి సుబ్రహ్మణ్యం, గోగినేని భాస్కర్ నాయుడు, జానకి రామానాయుడు, ప్రభాకర్ నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి



శ్రీ కాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం,తొట్టంబేడు పంచాయతీలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు, సీనియర్ తెలుగు దేశం నాయకులు భీమాల భాస్కర్, చిల్లకూరు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి హాజరై వారు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల కాల వ్యవధిలో పార్టీని స్థాపించిన మహానుభావుడని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు వచ్చి రెండు రూపాయలకే కిలో బియ్యం, సగం ధరకే చేనేత వస్త్రా లు, ప్రతి పేదవారికి కూడు, గుడ్డ కల్పించి, తెలుగు గంగ కాలువను నిర్మించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో చిత్రపటానికి టెంకాయలు కొట్టి పాలాభిషేకం చేసి గ్రామస్తులకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నెమల్లూరు బుజ్జి, నాయి బ్రాహ్మణ తిరుపతి జిల్లా కన్వీనర్ కోటా చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఎం ముని, భూ పాల్, సుబ్బయ్య, రవితేజ, చందు, వెంకటాచలపతి, బాలాజీ, వంశీ, గోపి, వెంకటయ్య, గురుమూర్తి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఘనంగా జరిగిన టిడిపి 43 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

### ఎన్ టి ఆర్ విగ్రహానికి పార్టీ జిల్లా నేత డాక్టర్ నుకసాని, ఎంపీ మాగుంట లతో కలసి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన శాసనాల.



**ఒంగోలు స్వర్ణ సాగరం, మార్చి 29:**

అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నేతలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో నేటికి కొనసాగుతున్న పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 43 సంవత్సరాలు క్రితం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పార్టీలో నేను కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. తెలుగు వారికి అంతర్జాతీయంగా ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు కాగా, అలాగే పరిపాలన దక్షితలో విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గొప్ప వ్యక్తి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఎన్టీ రామారావు మొదట్లో ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలో పరిపాలన రంగంలో అనేక వినూత్న సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ లో పటేల్, కోస్తా ఆంధ్రలో కరణం వ్యవస్థలను రద్దుచేసి మండల ప్రజా పరిషత్ వ్యవస్థను తీసుకుని రావడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే పేదలకు కేజీ ఒక రూపాయికే బియ్యం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. టిడిపి ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ భావాలతో దేశ రాజకీయాలలో అనేక దఫాలుగా చక్రం తిప్పి దేశ ప్రజల ఆదరాభిమానాలను చూరగోన్నదని శాసనాల అన్నారు.

టిడిపి కి చెందిన బాలయోగి (దళితుడిని) లోక్ సభ స్పీకర్ గా, అలాగే ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం ను రాష్ట్రపతి పదవికి ఎంపిక చేయడంలో టీడీపీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ప్రజలను కోరారు.

**మాగుంటకు పరామర్శ.** అనారోగ్యానికి గురై ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని తొలిసారిగా ఒంగోలు వచ్చిన పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని శనివారం ఆయన నివాసంలో శాసనాల మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాగుంట పూర్తిగా ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని టిడిపి పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఆకాంక్షించారు.

# అమర హాస్పిటల్ అత్యున్నత సేవలు ప్రారంభోత్సవం

### కేంద్ర ప్రయోగశాల, స్టెమ్ సెల్ మరియు మాలిక్యూలర్ పరిశోధన కేంద్రాలు ఆరంభం



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 29**

అమర హాస్పిటల్ లో నూతనంగా ఆరంభించిన కేంద్ర ప్రయోగశాల, స్టెమ్ సెల్ మరియు మాలిక్యూలర్ పరిశోధన కేంద్రాలను బిజెపి రాష్ట్ర అధికారిక ప్రతినిధి మరియు టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, అమర హాస్పిటల్ డాక్టర్ ప్రసాద్ గౌరీనేని చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరీనేని ప్రారంభించారు. ఈ రక్త నిధిలో రక్త సేకరణ, పరీక్ష, ప్రాసెసింగ్ మరియు నిల్వ కోసం ఆధునిక సాంకేతికత మరియు సౌకర్యాలు ఉన్నాయి. రోగులు రక్తం, ఎర్ర రక్త కణాలు, సెలైన్ వాష్డ్ ఆర్ బీ సీ, గ్లూకో డి ప్లేటెడ్ ఎర్ర రక్త కణాలు ప్రొజెన్ ప్లాస్మా, క్రయోప్రెసిపిటేట్, ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా, ప్లేట్‌లెట్ కాన్సంట్రేషన్, సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ మరియు సింగిల్ డోనర్ ప్లాస్మాతో సహా అన్ని విధానాలను యాక్సెస్ చేయగలరు. ఈ కొత్త రక్తనిధి , సెంట్రల్ లాబొరేటరీ, స్టెమ్ సెల్ మరియు మాలిక్యులర్ రీసెర్చ్ సెంటర్, 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉంటాయి, ఈ రక్త కేంద్రం, సెంట్రల్ లాబొరేటరీ, స్టెమ్ సెల్ అండ్ మాలిక్యులర్ రీసెర్చ్ సెంటర్ ఆసుపత్రిలో చేరిన రోగులకు మాత్రమే కాకుండా, ఇతర రక్త సంబంధిత సమస్యలకి అందుబాటులో ఉంటుందని డాక్టర్ రమాదేవి గౌరీనేని పేర్కొన్నారు. కొత్త రక్తనిధి, సెంట్రల్ లాబొరేటరీ, స్టెమ్ సెల్ అండ్ మాలిక్యులర్ రీసెర్చ్ సెంటర్ 24 గంటలూ తెరిచి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, రక్త సంబంధిత నిల్వ ఇప్పుడు తగినంత పరిమాణంలో అందుబాటులో లేవు. కాబట్టి రక్తదాతలు గణనీయమైన సంఖ్యలో ముందుకు రావాలని కోరారు. ఈ ప్రారంభ సమావేశంలో, డాక్టర్ ప్రసాద్ గౌరీనేని, చైర్మన్ మరియు పీడియాట్రిక్ ఆర్థోపెడిక్, డాక్టర్ రమాదేవి గౌరీనేని, బ్లడ్ స్టోరేజ్ సెంటర్ చైర్మన్ మరియు కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, అమరా హాస్పిటల్ కన్సల్టెంట్స్ డాక్టర్లు డాక్టర్ వరుణ్– జనరల్ మెడిసిన్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



### గోర్ బోలి భాషను గుర్తించినందుకు ముఖ్యమంత్రికి గిరిజన బంజారాలు ధన్యవాదాలు

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 29**

తెలంగాణ శాసనసభలో గోర్ బోలి బాష ను రాజ్యాంగంలోని 8వ, షెడ్యూల్ లో చేర్చే విధంగా తీర్మానం ఆమోదం తెలిపి వారి భాషకు గుర్తింపు లభించే విధంగ కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి,కి గిరిజన,బంజారాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ శనివారం డోర్నకల్ పట్టణంలోని గాంధీ కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, పాల్గొని మాట్లాడారు దేశం లోని అనేక ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన బంజారాలు మాట్లాడే భాష ఒక్కటే అని అన్నారు. గోర్ బోలి బాషకు రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి ప్రాముఖ్య కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా గిరిజన, బంజారాలు డిమాండ్ చేస్తున్న ఎవరు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి, బంజారాల కోరికను తీర్చి మరోసారి కాంగ్రెస్ పై బంజారాల పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని అయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు సుమేర్ జైన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కే. కోటి లింగం, నాయకులు మాధ శ్రీను,తాళ్లూరి హనుమ, ఖాదర్ బాబా,డీటీపీ మహేష్,అంగోత్ వేంకన్న,కాసాం శేఖర్, శ్రీనివాస్, డీజే శ్రీనివాస్,సలీమ్,గిరిజన, బంజారాల నాయకులు తదితరులు ఉన్నారు

## వి.కోటలోఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వి.కోట స్వర్ణ సాగరం మార్చ్ 29 :**

చిత్తూరు జిల్లా వికోట మండలంలోతెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఎన్టీఆర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ పెట్టిన అతి తక్కువ కాలంలోనే అధికారాన్ని చేపట్టి సంక్షేమానికి, సంస్కారణలకు శ్రీకారం చుట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా నియోజకవర్గ మండల పంచాయతీ గ్రామ తెలుగుదేశం కుటుంబ సభ్యులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోట స్వర్ణసాగరం మార్చి 29**

కోట మండలం కోటలో శనివారం గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కోటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని చెప్పారు.ప్రజల ప్రగతి,సంక్షేమం కోసం స్థాపితమైన ఈ పార్టీ,పేదల ఆకలి తీర్చేందుకు ఎన్టీఆర్ కిలో బియ్యాన్ని రూ.2 కే అందించారని, ఎన్టీ రామారావు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని, ఈరోజు మనం 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిపై దీర్ఘ దృష్టి పెట్టి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,తిరుమలశెట్టి కోటేశ్వరరావు, తుపిలి రాధాకృష్ణారెడ్డి,శంషుదీన్, దార సురేష్,మర్రి పోలయ్య శ్రీనివాసులు,పోలమ్మ,,సుహాసిని తదితరులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

**కాణిపాకం మార్చ్ 29 స్వర్ణ సాగరం**



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు , (వాసు) స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## తెలుగు దేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాముస్లిం మహిళలకు రంజాన్ కానుకగా చీరలు పంపిణి



### చేసిన తెలుగు దేశం రాష్ట్ర ఆర్గానైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాలదేవి

**కొయ్యలగూడెం స్వర్ణ సాగరం**

ముస్లిం మైనార్టీ వర్గాల వారికి టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి తెలిపారు. 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో మేఘాలాదేవి నివాసం వద్ద 30 మంది ముస్లిం మహిళలకు "రంజాన్ కానుకగా" చీరలను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేఘాలాదేవి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీ వర్గాల వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, పేద ప్రజల కోసం ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, ఇల్లు నిర్మించుకోవడానికి ఇల్లు మంజూరు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా , అమలు చేస్తూ వస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి సాధ్యమవుతుందని అన్నారు. ముస్లిం మహిళలకు అండగా తెలుగుదేశం పార్టీ తరఫున తాను ఉంటానని, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు రియాన, ముస్లిం పెద్దలు పఠాన్ రియజ్ ఖాన్,మొహిద్దిన్ , జహంగీర్ బాషా,రంజని,మహిళలు పాల్గొన్నారు.

## డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావోత్సవం



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 29**

తెలుగుజాతి ఆశాజ్యోతి గా, పేదల పక్షపతిగా నిలిచి నాలుగు దశాబ్దాల పైగా సేవలందిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి కొనియాడారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేణిగుంట డాలర్స్ గ్రూప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన తెలుగుదేశం జెండాను ఎగురవేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటాలనే ఉద్దేశ్యముతో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో సీఎం నారా చంద్రబాబు నాయుడు పార్టీకి రథసారథిగా పేదల పక్షపాతిగా తెలుగుజాతికి సేవలందించారని కొనియాడారు. ఆయన మార్గదర్శకంలో పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకుందని తెలిపారు. కార్యకర్తలు పార్టీకి అండగా నిలబడి జెండా భుజాన మోస్తూ సేవ చేయడం అభినందనీయమన్నారు. యువ నేత రాష్ట్ర మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని వారి శ్రేయస్సుకు పాటుపడతానని హామీ ఇచ్చారు. ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న ఆయనకు పార్టీ కార్యకర్తల అభిమానులు విచ్చేసి ఘన స్వాగతం పలికారు.

## ఉగాది సందర్భంగా వివిధ పుష్పాలతో, విద్యుత్ దీపాలతో ఆలయా ప్రత్యేక అలంకరణ



**కాణిపాకం మార్చ్ 29 స్వర్ణ సాగరం**

ఉగాది సందర్భంగా వివిధ పుష్పాలతో ఆలయ అలంకరణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నందు నేడు వైభవంగా ఉగాది వేడుకలు, పంచాంగ శ్రావణం ఆలయంలో ప్రత్యేక పూలతో అలంకరణలు మరియు విద్యుత్ దీప కాంతులతో సిద్ధమైన కాణిపాకం ఆలయం, ఆలయ అధికారులు ఆలయానికి ఉగాది సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన ఆలయ అధికారులు .

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



గుడిపాల స్వర్ణసాగరం మార్చి 29

గుడిపాల తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని జెండా మోసిన ప్రతి కార్యకర్తకి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం నేడు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో జరుపుకుంటున్నారని వాడవాడలా పార్టీ జెండా రెపరెపలాడుతుండటం పండుగ వాతావరణం తలపిస్తుందని తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ చూడ చైర్మన్ కటారి హేమలత మాజీ ఎమ్మెల్సీ దొరబాబు గుడిపాల మండలపార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మేయర్ అముద మాజీ జెడ్పిటిసి సుమతి మురళి నాయకులు బాలాజీ నాయుడు తుమ్మల సాంబశివ నాయుడు పీటర్ అనిల్ కుమార్ చంద్రమోహన్ ఉదయ బాల కిట్టు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



మడకశిర స్వర్ణ సాగరం మార్చి 29

మడకశిర పట్టణం పెద్ద మసీదులో నేడు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. మసీదులోని ముస్లిం మత పెద్దలు, పట్టణ ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..రంజాన్ అంటే శాంతి సహనాలకు ప్రతీకగా అభివర్ణించారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని ఉపవాస దీక్షలతో అల్లాకు చేసే ప్రార్థనలు అత్యంత పవిత్రమైనవని తెలిపారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి, కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్ సాబ్, మండల కన్వీనర్లు, ముత్వాలీలు, ముస్లిం మైనార్టీ నాయకులు అజ్మతుల్లా, రహమతుల్లా, దాదు, షౌకత్, కోఆప్షన్ మెంబర్ రామ్ తుల్లా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై న్యాయవిచారణ జరిపించాలి



ప్లే కార్డులతో కొవ్వొత్తుల ప్రదర్శన

సిపిఎం నాయకులు బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 29

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొత్తూరు దివాన్ చెరువు వెళ్లే పూర్తి బ్రిడ్జి పెట్రోల్ బంక్ సమీపంలో పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల అనుమానస్పద మృతి పై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హనుమంతునిపాడు మండలం హాజీపురం గ్రామంలోని చర్చి ఎదురు పాస్టర్ మృతి పై న్యాయ విచారణ డిమాండ్ చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విజయవాడ నుండి రాజమహేంద్రవరానికి బుల్లెట్ పై వస్తున్న పాస్టర్ పై దారి కాచి ప్లాన్ ప్రకారం హతమార్చినట్లు అనుమానాలు వస్తున్నాయన్నారు హెల్మెట్ ధరించిన పాస్టర్ ముఖంపై తీవ్ర గాయాలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు.దీన్ని ప్రభుత్వం యాక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.చరవాణి ద్వారా ఫోన్ చేసి పలువురి ఈపాటికి బెదిరించిన విషయాన్ని ఈ సందర్భంగా మీరు గుర్తు చేశారు క్రైస్తవ సంఘాలను డిమాండ్ సైతం ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని మనువాదాన్ని నెత్తికెక్కించుకుని క్రిస్టియన్ మైనారిటీ దళితులపై దాడులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సనాతన ధర్మం పేరుతో మనుధర్మ రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ ఒక మతానికి చెందినటువంటి వస్త్రాలను ధరించి ప్రచారం చేయమట్టం ఏమిటంటే ప్రశ్నించారు.ఈ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించలేదని ఎందుకై న్యాయమూర్తి తోటి సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దళితుల సామేలు ప్రేమ్ కుమార్ గోన దానియేలు డేవిడ్ ప్రవమ్మ సొరకాయల సూతి మల్లెల పద్మ బాబు ఏసన్న జీవన్ ఏసేపు రవి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# తవనంపల్లి మండలంలో గ్రామ గ్రామాన రెప రెప లాడిన తెలుగుదేశం పార్టీ జెండాలు

స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్-29

43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించి న తవణంపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతరం జోహార్ ఎన్టీఆర్ అని నినాదాలు చేసి చరిత్ర లో తెలుగుదేశం పార్టీ స్థాపనకు ముందు వెనుక అని చెప్పవచ్చు లక్ష కోట్ల సంపాద నే ధ్యేయంగా పెట్టిన పార్టీ కాదు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని పార్టీ పెట్టారు అనంతరం అరగొండలో అన్నదానం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

అరగొండ లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజి జెడ్పీటీసి సభ్యులు శ్రీ వెంకటేశ్వర చౌదరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ మాజి జెడ్పీటీసీ కోదండయ్య క్లస్టర్ ఇంచార్జ్ ఎమ్ అర్ సి మోహన్ నాయుడు సునిల్ కుమార్ సర్పంచ్ లు పరంధామనాయుడు ప్రవీణ్ సతీష్ రెడ్డి చంద్రశేఖర్ నాయుడు మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ నాయుడు మారేడుపల్లి సుధాకర్ నాయుడు యూనిట్ ఇంచార్జిలు అరగొండ శ్రీనివాసులు ధనుంజయ నాయుడు కృష్ణ రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ శరవణ కుమార్ బీసీ సెల్ అధ్యక్షులు వినాయక పార్లమెంట్ బిసి సెల్ కార్యదర్శి పట్నం గోపి యాదవ్ భాస్కర్ రెడ్డి తెలుగు మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మండల రైతు అధ్యక్షులు సతీష్ మండల కార్యదర్శి జయప్రకాష్ నాయుడు పార్టీ నాయకులు అరగొండ రంజిత్ రెడ్డి రఘు శివ కరెంటు బాబు సుభాష్ నాయుడు మునిరత్నం చిన్నబ్బ మోహన్ నాయుడు బూత్ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ అరగొండ



గాంధీ కృష్ణ మునీంద్రా నాగరాజ జ్యోతి రవి శరవణ మురళి ముత్తరపల్లి వినాయక పార్థసారథి వెంగంపల్లి లోక భాస్కర్ రెడ్డి దినకర్ శంకర్ సహోదర తవణంపల్లి ఉప సర్పంచ్ మణి సుధాకర్ నాయుడు ఎమ్ ఆర్ వెంకటేష్ మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏర్పేడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు..

ఉత్సాహంగా టిడిపి శ్రేణులు

ఏర్పేడు స్వర్ణ సాగరం:-

ఏర్పేడు మండలం కేంద్రంలో కూడలు వద్ద 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించిన తెదేపాశ్రేణులు. ఏర్పేడు కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడుతూ 1982 మార్చి 29వ తారీఖున తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు నందమూరి తారక రామారావు గారు సినీ జీవితానికి స్వస్థ పలికి కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకొని పేద ప్రజలకు సేవ చేయాలని లక్ష్యముతో అనే మూడు నినాదాలతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు స్థాపించిన తొమ్మిది నెలలకి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఎన్టీ రామారావు గారు పేద ప్రజలకు రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని జనతా వస్త్రాల పంపిణీ పక్కా గృహాల నిర్మాణాన్ని చేపట్టి సంక్షేమ కార్యక్రమాల్ని భారత దేశ చరిత్రలో మొట్టమొదట ప్రారంభించిన అద్యుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ అన్నారు అదేవిధంగా మహిళల కొరకు ఆస్తులు సగభాగాన్ని హక్కు కల్పించడం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని తీసుకొచ్చి మహిళలను చైతన్య పరచడం జరిగిందన్నారు వెనుకబడిన వర్గాల వారి కోసం 24% స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది నందమూరి తారక రామారావు గారు తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో 1985లో భక్తుల కొరకు ఉచిత అన్నదానాన్ని ప్రారంభించిన ఘనత అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు వారి ఆశయాలను పునికిపుచ్చుకున్న ప్రస్తుత తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రం ప్రత్యేక ఆంధ్రాలో ఉండి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఒక వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్ పెంపుదల కార్యక్రమం కావచ్చు మహిళలకు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇచ్చే కార్యక్రమం కావచ్చు రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఉగాది నుంచి ప్రారంభించడం కావచ్చు చదువుకునే పిల్లలకు తల్లి వందనం కార్యక్రమాన్ని కూడా ప్రారంభించే సంక్షేమానికి అభివృద్ధి చేసే విధంగా ముందుకు పోతున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వం లో అన్నారు. అదేవిధంగా



ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా రేపటి దినం అమరావతిలో బిఫోర్ అనే కార్యక్రమాన్ని ప్రజల సమక్షంలో ప్రారంభించడం జరుగుతుంది అన్నారు అదేవిధంగా యువత ఉద్యోగాలు కల్పన భాగంగా ఆనాడు సైకో పాలల్లో యువ గళం రథసారథి నారాలోకేష్ గారు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పన లో భాగంగా లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులుగా తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించే దాంట్లో భాగంగా అవిశ్రాంతం కృషి చేస్తున్న నారా చంద్రబాబునాయుడు గారు లోకేష్ గారు అన్నారు రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ ఎజెండాగా పెట్టుకుని గత ప్రభుత్వాలకు భిన్నంగా రోడ్లలో గుంతలు పూడ్చేదానికే ఈరోజు చంద్రబాబు నాయకత్వంలో కూటిమీ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు మరి అదే విధంగా సంపద సృష్టించి సంపదను ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చు చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు గారి నాయకత్వంలో అన్నారు నిరంతరం ప్రజల కోసం తపన పడుతూ రోజుకు 18 గంటల పాటు కష్టపడి ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మించి ఐటి ఉద్యోగాలు కల్పించి ప్రస్తుతం అమరావతి నీ సృష్టించి అభివృద్ధి పదంలో నడిపిస్తూ పోలవరం నిర్మాణాన్ని రైతాంగం కోసం పరుగులు పెట్టిస్తూ నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నటువంటి ఒక మార్గదర్శకులైన దార్శినికుడైన సంపద సృష్టికర్త అయిన ప్రజల కష్టాలు నష్టాలలో పాలుపంచుకుంటున్న భవిష్యత్తు తరాలకు మనకోసం మన బిడ్డల కోసం నిరంతరం కృషి చేస్తూ రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలిపే విధంగా తపన పడుతున్నటువంటి నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ అన్నారు రాష్ట్రంలో జరిగిన పది శాసన సభ ఎన్నికల్లో ఆరుసార్లు అధికారంలోకి రావడం అనేది పార్టీ పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం అని గురవారెడ్డి అన్నారు అదేవిధంగా కేంద్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రాంతీయ పార్టీ వ్యవహరించడం మరి తెలుగుదేశం పార్టీకి ఉన్న బలానికి నిదర్శనం అన్నారు అదేవిధంగా కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పరిచిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందన్నారు అదేవిధంగా రెండుసార్లు ఎన్డీఏ ప్రభుత్వాన్ని తీసుకురావాల కీలక పాత్ర పోషించి ప్రస్తుతం ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి కూడా పెద్ద ఎత్తున బలాన్ని చేకూర్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్న నందమూరి తారక రామారావు గారు నారా చంద్రబాబునాయుడు గారు అని అన్నారు గత 19 24 మధ్య పరిపాలించినటువంటి సైకో ప్రభుత్వం ఏ విధంగా ఇబ్బందులు పెట్టిందో మరి మనకందరికీ తెలుసు మరి అటువంటి ఇబ్బందులు ఏమీ లేకుండా ప్రజాస్వామ్యం పురడిల్లే విధంగా తెలుగుదేశం పార్టీ కోటమి నాయకత్వంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో ప్రభుత్వం వచ్చి ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రాలను ప్రజలకు అందిస్తూ ప్రజలకు కావలసిన అన్ని కార్యక్రమాలలో సంక్షేమం అభివృద్ధికి పెద్దపెట్టవేస్తూ ముందుకు పోతున్న పార్టీ ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తప్ప వేరే ఒకటే కాదు అన్నారు గతంలో 2022లో తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ వేడుకలను ఏర్పేడు నడిబొడ్డున జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటే ఆనాటి ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం సైకో ముఖ్యమంత్రి అప్పటి శాసనసభ్యుడుగా ఉన్న వ్యక్తులు మండలంలోని నాయకులు ఏ విధంగా అడ్డు తగిలి పోలీస్ ప్రతిఫలంతో ఏ విధంగా ఇబ్బంది పెట్టారో మరి వాటిని అంతా కూడా ప్రజలకి గుర్తు చేస్తున్నామని అప్పటి సీఐ శ్రీహరి ఏకపక్షం వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని కూని చేసినటువంటి ప్రజా వ్యతిరేక సైకో ప్రభుత్వం నీ మొన్నటి ఎన్నికల్లో కాలాగర్భంలో కలిపారని ప్రజలకు శక్తి యుక్తి ఉందని ఈరోజు పార్టీ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా మండల ప్రజానీకానికి గుర్తు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో అక్క రాష్ట్రపార్టీ అధికార ప్రతినిధి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డివారి గురవారెడ్డి తో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పున్నారావు పాపానాయుడుపేట క్లస్టర్ ఇంచార్జ నాగరాజు నాయుడు పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ మండల మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం పార్లమెంటు ఎస్సీ అధికార ప్రతినిధి కేకే రమణ మండల పార్టీ యువత అధ్యక్షులు గుణ యాదవ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య నాయకులు నిరంజన్ జై చంద్ర రెడ్డి నారాయణ మునీంద్ర చంద్రారెడ్డి మనోహర్ నాయుడు గోల్డ్ మాన్ నాయుడు సుబ్రహ్మణ్యం రెడ్డి దయ భాస్కర్ నాయుడు బ్రహ్మయ్య హరి శివ నవీన్ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ బలరాం నాయక్



స్వర్ణ సాగరం డోర్నకల్ మార్చి 29

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు. శనివారం డోర్నకల్ పట్టణంలోని కుందోజ్ వారి వీధిలో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర ప్రజలందరికీ ముందుగ శ్రీ "విశ్వావసు నామ" సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 29



ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మన తెలుగు వారందరికి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలిగి..ప్రజల అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షిస్తున్నాను.'షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలను, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, దోహదపడాలన్నారు. ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ ఉగాది పండుగ మీ ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి, రైతులు అందరు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఆయురారోగ్యాలతో వుండాలని మనసారా కోరుకుంటున్నాను. మీకు మరియు మీ ఇంటిల్లి పాదికి ఉగాది పండుగ శుభాకాంక్షలు..

# సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యం

- బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తా..
- టిడిపి కార్యకర్తల త్యాగాలను విస్మరించను.
- పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించిన సీనియర్ కార్యకర్తలకు సన్మానం.
- కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం.
- పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల కష్టాన్ని విస్మరించను.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**కోవూరు, స్వర్ణ సాగరం, మార్చి 29:**

తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపిస్తే.. తెలుగు ప్రజల ప్రతిభకు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదేనన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం చెన్నూరు రోడ్డులోని మర్రి చెట్ల సెంటర్ వద్ద ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించిన టిడిపి 43 వ ఆవిర్భావ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో 43 ఏళ్లుగా పార్టీ జెండా మోసి టిడిపి కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన సుబ్బారెడ్డి, బషీర్ గార్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లో అధికారంలోనికి రావడం భారతదేశ రాజకీయ చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్ళలో అమలు చేస్తూ తెలుగునాట సామాజిక విప్లవానికి తెలుగుదేశం పార్టీ నాంది పలికిందన్నారు. ఒకప్పుడు ఓటర్లుగా మాత్రమే వున్న బడుగు, బలహీన వర్గాలను లీడర్లగా మార్చిన ఘనత అన్న ఎన్టీఆర్ గారిదేనన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళలకు ఆస్తిలో హక్కు, పేదవాడి కడుపు నింపే రెండు రూపాయలకు కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్ళు లాంటి ఎన్నో జనహిత కార్యక్రమాలతో దేశంలోనే సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన పార్టీ ఏదైనా వుందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని చెప్పడానికి గర్వంగా వుందన్నారు.

1995 లో పార్టీ పగ్గాలు చేపట్టిన మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిగా నేటికీ కూడా బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. హైదరాబాదులో హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా తెలుగు వారి ప్రతిభను ప్రపంచ నలు మూలలకు విస్తరింపచేశారని కొనియాడారు. పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు యువగళం పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి తండ్రికి తగ్గ తనయుడు నిరూపించుకున్నారని లోకేష్ బాబు గారిని ప్రశంసించారు. ఇటు పార్టీలోనూ అటు పాలనా పరంగాను విప్లవాత్మక మార్పులు తెస్తున్న మంత్రి లోకేష్ గారిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రశంసించారు. ఒక్క కోవూరు నియోజకవర్గానికే దాదాపు 2 కోట్ల వరకు ముఖమంత్రి సహాయ నిధి అందచేసి కార్యకర్తల ఆరోగ్య రక్షణకై పాటు పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆమె కృతజ్ఞతలు తెలియ చేశారు. కార్యకర్తలకు ఈ ఆపద వచ్చినా ఆదుకుంటానని హామీ యిచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని ఆమె హామీ యిచ్చారు. గత ఎన్నికల సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు టిడిపి కార్యకర్తలు చప్పించినా ప్రేమాభిమానాలు తనకు గుర్తున్నాయన్నారు. విలువలతో కూడిన రాజకీయం తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమని పార్టీ విజయం కోసం జెండా మోసిన కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ మరియు అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, టిడిపి సీనియర్ నాయకులు వింజం రామానాయుడు, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి గార్లతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మ గౌరవం తెలుగుదేశం పార్టీ

- ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..
- బడుగు బలహీన వర్గాల పెన్నిధి ఎన్‌టీఆర్..
- ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సారధ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన...
- గంగవరం లో ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సారధ్యంలో కోవూరు అభివృద్ధి..

- నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మి నరసారెడ్డి





**కోవూరు, స్వర్ణ సాగరం, మార్చి 29:**

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలవారిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావుగారికే దక్కుతుందని పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మి నరసారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగవరం లో జరిగిన జెండా ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. 43 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా రాష్ట్రంలో విజేతగా నిలబడిందంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు. టీడీపీ ఆవిర్భవించకముందుకు పేదలను ఓట్లు వేసేవారిగానే చూసేవారని, కానీ అన్న ఎన్‌టీఆర్ వచ్చిన తర్వాత పేదలే నాయకులుగా ఎదిగారన్నారు. ఆయన ఆశయ సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, యువ నాయకులు లోకేష్ గారు కృషి చేస్తున్నారని చెప్పారు. రెండు రూపాయల కిలో బియ్యం, పేదలందరికీ ఇల్లు, హైదరాబాద్ అభివృద్ధి, హైటెక్ సిటీ, అమరావతి, పోలవరం, రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, ఫీజు రీయింబర్స్మెంట్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటు, చంద్రన్న బీమా, వృద్ధులకు 4000 పింఛన్, రాష్ట్ర ప్రజలపై ప్రేమ, మానవత్వం తెలుగుదేశం పార్టీ సొంతం అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే రాష్ట్రంలో అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం సమపాళ్లల్లో తీసుకెళ్లే పార్టీ అన్నారు.

**కోవూరులో అభివృద్ధి సంక్షేమం..** కోవూరు నియోజకవర్గంలో జిల్లాలోని ఎక్కడా లేనివిధంగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రైతులకోసం పంట ముందే కాలువలు తవ్వించారన్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర అందేలా చేశారన్నారు. అదే గత వైఎస్ఆర్సిపి పరిపాలనలో పుట్టి ధాన్యం 7000 కి రైతులు అమ్ముకున్నారన్నారు. మద్దతు ధర కావాలంటే పుట్టికి 1100 కిలోలు తీసుకోవడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 6,7, 8 నెలలు కూడా ధాన్యం డబ్బులు ఇవ్వలేదన్నారు. రైతులు కొన్ని సీజన్లలో క్రాఫ్ హాలిడేలు ప్రకటించారన్నారు. ప్రస్తుతం 6 నుంచి 48 గంటల్లోనే రైతుల అకౌంట్లో డబ్బులు పడిపోయాయి అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు అన్నారు. కోవూరు చక్కెర కర్మాగారం ఏపీఐఐసీకి అప్పగించడం తో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి వీ పీ ఆర్ దంపతులు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

# బంగారు బాల్యం...భేష్ !!



**జిల్లాలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు ప్రదానం**

**నిర్వాహకుల చేతుల మీదగా అందుకున్న జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా**

**ఒంగోలు స్వర్ణ సాగరం మార్చి 29**

గ్రామాల్లోనూ మండలాల్లోనూ డివిజన్లలోనూ జిల్లా కేంద్రంలోనూ మొత్తంగా జిల్లావ్యాప్తంగా గత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు "బంగారు బాల్యం" !.. ప్రకాశం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సి.ఎం. శ్రీ. నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులోనూ ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్ అవార్డును సైతం కైవసం చేసుకుంది! శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్‌నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు. తద్వారా యావత్ దేశాన్నీ ' బంగారు బాల్యం ' ఆకర్షించింది !.. ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది!!జిల్లా కలెక్టరుగా శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27 వ తేదీన బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతముగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. బాల సదన్ , ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు "బంగారుబాల్యం" అని నామకరణం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రివర్యులు డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వెన్నుతట్టి ప్రోత్సహించారు.జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా ' బంగారు బాల్యం ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టరును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# మహిళా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం...



- మహిళలు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలి..

**మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు**

**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 29**



మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు ముఖ్యమంత్రి కృషి మహిళల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిరలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ...మహిళలు కుటుంబాన్ని ముందుకు నడపడంలో కీలకపాత్ర పోషిస్తారు. కుటుంబాన్ని నడిపే మహిళ, ఆదాయాన్ని కూడా సంపాదించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలను భవిష్యత్తులో తీసుకొస్తున్నారని తెలిపారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా మహిళలు ఇంటివద్దే ఉండి డబ్బులు సంపాదించే అవకాశాలు కూడా రాబోతున్నాయని తెలిపారు. మహిళలు తమకు అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాల విషయంలో ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని వేళలా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మండలంలో ఉత్సాహభరితంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



**ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయం అది తెలుగుదేశం పార్టీ ధ్యేయం**

**పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్**

**ఐరాల మార్చి 29 స్వర్ణ సాగరం**

ఐరాల మండలంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఐరాల మండలం కేంద్రంలోని జెండా మాను వీధి వద్ద టిడిపి జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకుడు, మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ ప్రసంగిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నుండి తెలుగుదేశం పార్టీ పుట్టిందని, ఎన్టీఆర్ తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అని, ఆయన చూపించిన మార్గంలో నడుస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మనం మరింత అభివృద్ధిని సాధించాలి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఏ స్థాయిలో ప్రజల కోసం పని చేస్తుందో ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని అనేక పథకాలను అమలు చేసిందని, వాటిలో పసుపు కుంకుమ, రూ.2 కిలో బియ్యం, స్వర్ణాంధ్ర లక్ష్యం వంటి ఎన్నో చారిత్రక నిర్ణయాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలోనే నేటి ఆంధ్రప్రదేశ్, ఐటీ రంగం, వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధిలో ముందుకు సాగుతోంది అని మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు, జెడ్పీటీసీ సుచిత్ర , పాతపాళ్యం సర్పంచ్ లోకేష్ రాయల్,కానిపాకం పూర్ణచంద్రారావు, దిగిటి వారి పల్లి పి హేమరాజు, ఎన్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వామి వారిని దర్శించుకున్న తిరుమల హరినాథ్



**కాణిపాకం మార్చి 29 స్వర్ణ సాగరం**

స్వామివారిని దర్శించుకున్న తిరుమల హరినాథ్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయితీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్ కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి ఆశీర్వాద , తీర్థప్రసాదాలు అందుకున్నారు

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఎం ఎల్ ఏ ఎం ఎస్ రాజు కి వినతి



**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 29**

మడకశిర పట్టణంలోని ఖుబా మసీదులో ఎం ఎల్ ఏ ఎం ఎస్ రాజు ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ముస్లిం ఐక్యవేధిక ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ముస్లిం ఐక్యవేధిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ ఎం ఎల్ ఏ ఎం ఎస్ రాజు తో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కర్ణాటక తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ యొక్క బిల్లును వ్యతిరేకంగా అసెంబ్లీ లో తీర్మానం చేశాయి అని అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీ లో తీర్మానం చేసి అదేవిధంగా పార్లమెంటులో కూడా తమ యొక్క ఎంపీ లతో ఈ యొక్క బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేధిక నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ మరియు పట్టణ అధ్యక్షుడు జబిఉల్లా ,నవీద్,భక్తర్,థౌఫిక్ మరియు ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్

- పరిశ్రమలలో మెరుగైన విద్యుత్ సరఫరాకు స్థానిక సిబ్బందికి సూచనలు

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 29, 2025:**



ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి చీఫ్ ఇంజనీర్ జానకిరాం శనివారం శ్రీసిటీని సందర్శించారు. విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి, మెరుగైన సరఫరా అందించాలన్న శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమల అసోసియేషన్ ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ కు చేసిన అభ్యర్థన మేరకు సీఈ విచ్చేశారు. శ్రీసిటీలోని కొన్ని పరిశ్రమలలో విద్యుత్ సరఫరా, ఇతర సమస్యలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లను తనిఖీ చేశారు. అనంతరం ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇతర విద్యుత్ అధికారులతో సమావేశమై, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

# సమాజానికి మార్గదర్శకులు ప్రభుత్వ ఉద్యోగులు



నెల్లూరు స్వర్ణసాగరం మార్చి 29

సమాజానికి సేవ చేయడంలోప్రభుత్వ ఉద్యోగులు ముందుంటారని ఆంధ్రప్రదేశ్ కస్టమ్స్ కమిషనర్ ఆనందకుమార్ పులపాక అన్నారు శనివారం కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు వసతులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏర్పర్చిన రాజ్యాంగం వలన బడుగు బలహీన వర్గాలు పేదలు ఉన్నత స్థాయికి చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని మోడీ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముందున్నారని అన్నారు.మాట్లాడిన అతిధులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు చేస్తున్న సేవలను ప్రశంసించారు. పాఠశాలను తన సొంత ఇంటి కంటే ఎక్కువగా తీర్చిదిద్ది దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకెళ్లాడని వారు అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మొక్కలు నాటి నూతనంగా నిర్మించిన వాష్ రూమ్లను కుళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు ను అతిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ సి నెల్లూరు డైరెక్టర్ ఎస్పీ మనోజ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ కస్టమ్స్ ఉషా కిరణ్ ఎం ఈ ఓ మురళీధర్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ ఉపాధ్యాయులు యస్ యం సి సభ్యులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు సహాయం



నెల్లూరు స్వర్ణసాగరం మార్చి 29

నెల్లూరు నగరంలోని దీన దయాళ్ నగర్ గిరిజన కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదం లో ఇల్లు కాలిపోయిన గృహస్తురా లు గిరిజన మహిళ మానికల సంజీవ మ్మ కుటుంబానికి పదివేలు నగదు,బియ్యమందించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ నాయుడు కు , వంట పాత్రలు,ప్రొవిజ న్స్ అందించిన రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు జనార్ధన రాజు ,ఎలక్ట్రికల్ సామానులు అందించిన బీజేపీ నాయకులు కరణం భాస్కర్ ,ఒక నెల ప్రొవిజన్స్,బియ్యం, ఉప్పు లు,పప్పులు,ఆయిల్ పాకెట్స్ అందించిన సమీకృత గిరిజాభివృద్ధి సంస్థ యానాదులు ప్రాజెక్టు ఆఫీసర్ ,ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ కుయానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు అభినందనలు, ధన్యవాద ములు తెలిపారు

# రంజాన్ సందర్భంగా పేద ముస్లింల కి రంజాన్ తోఫా పంపిణీ చేసిన బొబ్బేపల్లి




పొదలకూరు స్వర్ణసాగరం మార్చి 29

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని పొదలకూరు మండలంలోశనివారం రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగిందిపవిత్ర రంజాన్ మాసంలో 12 గంటల పాటు ఉపవాసం ఉండి నియమ నిష్ఠలతో మూడు పుట్ల నమాజ్ చేస్తూ అబద్ధం చెప్పకుండా నోట్లోని లాలాజలం కూడా మింగకుండా ఎంతో పవిత్రంగా ఈ మాసం మొత్తం ఉపవాస దీక్షలు నిర్వహించే ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ముస్లింలకి ఎప్పుడు కూడా అండగా ఉంటుంది మా అధినేత జనసేనానీ పవన్ కళ్యాణ్ గారు ముస్లింలకి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వారికి అండగా ఉంటానని చెప్పి ఎన్నికల సమయంలో చెప్పడం అదేవిధంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం వాళ్ళ మసీదులో అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి చెప్పడం జరిగింది. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఇచ్చిన మాటనే నిలబెట్టుకునే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు పొదలకూరు మండల నాయ కులు నారదాసు రవి మధు సందూరి శ్రీహరి మనోజ్, ప్రసాద్, గిరిష్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు జమీర్, మంజూర్, భాష , శుభన్, తదితరులు పాల్గొన్నారు

# కుడితి పాలెం లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ఉత్సాహంగా తెలుగు తమ్ముళ్లు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 29



తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలు మేరకు, మం డలం లోని కుడి తిపాలెం గ్రామం లో శనివారం తె లుగుదేశం పార్టీ అధ్యక్షులు అప్పని శ్రీనివాసులు , యూత్ లీడర్ దొడ్ల మల్లికార్జున్ , మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో “ లి43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యకర్తలు నడుమ ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో శివకోటరెడ్డి, కోదండయ్య, చెన్నయ్య, రఫీ,మురళి, ప్రవీణ్ రామ్మోహన్ సుధీర్, సుకుమార్, అల్లా భక్షుపాల్గొన్నారు

# విశిష్ట వ్యక్తులకు శ్రీసిటీ-శ్రీవాణి ఉగాది పురస్కారాలు





శ్రీసిటీ, స్వర్ణసాగరం మార్చి 29,:

శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక 'శ్రీవాణి' ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన వ్యక్తులకు ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. శనివారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి పురస్కారాలను అందజేసి, వారి ప్రతిభా పాటవాలను అభినందించారు.పురస్కార గ్రహీతలలో ఒకరైన ప్రఖ్యాత అవధాన కవి డాక్టర్ నరాల రామారెడ్డి (ప్రొద్దుటూరు), తెలుగు సాహిత్యం మరియు అవధాన కళలో ఆయన నైపుణ్యం, అసమాన సేవలకు గుర్తింపుగా సత్కారాన్ని అందుకున్నారు. ఆలయ పునర్నిర్మాణం, చారిత్రక పరిశోధనలో విశేష కృషి చేసిన ప్రఖ్యాత శిల్పకళ, పురావస్తు నిపుణులు, చరిత్రకారుడు డాక్టర్ ఈమణి శివ నాగిరెడ్డి, పురావస్తు తవ్వకాలకు నాయకత్వం వహించడంతో పాటు, కాలగర్భంలో కలిసిన పలు ఆలయాలను వెలుగులోనికి తెచ్చేందుకు కృషి చేశారు. గణపతి స్థపతి ద్వారా 'వాస్తు శిల్ప వాచస్పతి' బిరుదుతో గౌరవించబడ్డారు. ఆయన సేవలను గౌరవిస్తూ పురస్కారం ప్రదానం చేశారు. తెలుగు సినిమా వికాసానికి విశేష కృషి చేసిన చలనచిత్ర చరిత్రకారుడు ఎస్.వి. రామారావు, పరిశోధన ద్వారా సినీ రంగంలోని ముఖ్యమైన ఘట్టాలను క్రోడీకరించడంలో కృషి చేశారు. సినిమా కళాత్మక, సాంకేతిక, సాంస్కృతిక పురోగతిని సంగ్రహిస్తూ, ప్రముఖ దర్శకులు, అపురూప చిత్రాల వారసత్వాన్ని కాపాడటానికి చేసిన శ్రమకు గుర్తింపుగా ఆయన శ్రీవాణి పురస్కారాన్ని అందుకున్నారు. ప్రఖ్యాత శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు, రేడియో 'ఏ' గ్రేడ్ కళాకారిణిగా గుర్తింపు కలిగిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంగీత శాఖాధ్యక్షురాలు డాక్టర్ రాణి నాగశ్రీ శైలేశ్వరి, శాస్త్రీయ సంగీత సంప్రదాయానికి చేసిన సేవలకు గుర్తింపుగా సన్మానాన్ని పొందారు. మాజీ ఉపాధ్యాయుడు, తెలుగు భాషపై పట్టు, హాస్యభరిత, లయబద్ధ ప్రసంగాల దిట్ట, మంచి వక్త, ప్రాస మణిగా పేరుగాంచిన అన్నదాత సుబ్రమణ్యేశ్వర రావు, ఆయన పదునైన పద ప్రయోగం, విశిష్టమైన శైలికి గౌరవంగా ఉగాది పురస్కారాన్ని పొందారు. అవార్డు గ్రహీతలను అభినంధించిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, పలు రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులను ఉగాది పురస్కారాలతో సత్కరించటం తాము గౌరవప్రదంగా భావిస్తున్నట్లు చెప్పారు. వివిధ కార్యక్రమాల ద్వారా ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలలో అభిరుచిని ప్రోత్సహించడంలో శ్రీవాణి కృషిని వివరించారు. ఉద్యోగులు, గృహిణులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు శ్రీవాణి నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.శ్రీసిటీలో సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక వాతావరణాన్ని రూపుదిద్దడంలో డా. రవీంద్ర సన్నారెడ్డి పాత్రను పురస్కార గ్రహీతలు ప్రశంసించారు. పారిశ్రామిక అభివృద్ధితో పాటు సాహిత్య, కళా రంగాల పురోగతిపై ఆయన చూపుతున్న నిబద్ధతను అభినందించారు. ఆకట్టుకునే హరిత వాతావరణంలో అభివృద్ధి, ప్రకృతి సమతుల్యతతో సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీసిటీ అనువైన వేదికగా నిలుస్తోందని అన్నారు.పురస్కారాల ప్రదానం ప్రారంభంలో కోట రాజశేఖర్, ఆర్.ఎం. భాస్కర్, డా. కే.జగ్గారావు, శ్రీమతి డి. ఝాన్సీ, బైరి పార్థసారథి అవార్డు గ్రహీతల గురించి పరిచయ వ్యాఖ్యలు చేశారు. శ్రీసిటీ పీఆర్వో పల్లేటి బాలాజీ సమన్వయ కర్తగా వ్యవహరించారు. శ్రీసిటీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సూళ్లూరుపేట, శ్రీహరికోట, తిరుపతి, చెన్నై నుంచి వచ్చిన పలువురు అతిథులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కుటుంబ పెద్దల ద్వారా సంక్రమించిన ఆస్తినిన్యాయబద్ధంగా ఇప్పించండి



రెవెన్యూ అధికారులకు ఈదూరుమధ్యతరగతిరైతు కుటుంబీకుల మొర

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 29

తమ కుటుంబానికి అనాదిగా పిత్రార్జితం ద్వారా సంక్రమించిన తమ పొలాన్నిరెవిన్యూ సర్వే అధికారులు తమకు అప్పగించాలని మండలంలోని ఈదూరు

గ్రామానికి చెందిన మధ్యతరగతి పేద రైతులు పొలం రెడ్డి మల్లికార్జున రెడ్డివిజయ దంపతులు శనివారం మీడియా సమావేశంలో ఆవేదనభరితంగా తమ సమస్యను వివరించారుఈదూరుబిట్టు 2 లోమొత్తం 3ఎకరాల 73 సెంట్లుసర్వేనెంబర్ 143 లో %హ%84సెంట్లు 827/2లో 028సెంట్లు 825లో 1,30 సెంట్లు 860%ూ%2 లో 1.08 860 %ఎ% లో 0 23 సెంట్లు మొత్తం మూడు ఎకరాల 73 సెంట్లు మాగాణిపొలాన్ని తమ సమీప కుటుంబీకులకు అప్పగించగావారు అనేక ఇబ్బందులకు గురి చేస్తూ తమ పొలాన్నిసాగు చేయనీకుండాసర్వే పేరుతో వారి పేరుపై భూమిని చేర్చాలన్న ఉద్దేశంతో ఉన్నారని పేర్కొన్నారు ఈ విషయమై గతంలో జిల్లా కలెక్టర్కు మండల రెవెన్యూ అధికారులకు అనేక విజ్ఞప్తులు చేసినట్లు తెలిపారుఇప్పటికైనా వాస్తవ రికార్డులుఇద్దరివి పరిశీలించి తగిన న్యాయం చేయాలని రైతు దంపతులు ముక్తకంఠంతో దీనంగా విజ్ఞప్తి చేశారు

# పోక్సో చట్టం పై అవగాహన



జడ్జి కె.భరత్ చంద్ర

కనిగిరి స్వర్ణసాగరం మార్చి 29

చిన్నారులను లైగిక వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు.కనిగిరి మండల పునుగోడులో శనివారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో యాక్ట్) పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని,18ఏళ్ల లోపు వయసు గల పిల్లల పై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు.పిల్లలు సమాజంలో తమ చుట్టూ ఉన్న మానవ మగాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ 100,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,మహిళా హెల్ప్ లైన్ 181, సమీకృత నెంబర్ 112 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయసేవాధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినాలలో పన్నులు చెల్లింపు కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు -



మునిసిపల్ కమీషనర్ డానియెల్ జోసెఫ్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 29

కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో పన్నుల చెల్లింపుల కోసం సెలవు దినాలలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసెఫ్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశముల మేరకు ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు ఉన్న వడ్డీ నుండి 50శాతము వడ్డీ మాఫీ చేయుచున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 31 వ తేదీ వరకు మాత్రమే ఉంటుందన్నారు. ఈ నెల 30 న ఉగాది, 31 న రంజాన్ పండుగలు ఉన్నప్పటికీ పట్టణ ప్రజల సౌకర్యార్థం పన్నులు చెల్లించేందుకు పురపాలక సంఘము కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కౌంటర్ల వద్ద పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని, గృహ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

# సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సోమిరెడ్డి

టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరిగొండ టిడిపి నేతలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 29



మండలంలోని వరిగొండ గ్రామంలో స్థానిక టిడిపి నేత వివాద రహితులు

మాజీ సహకార బ్యాంక్ అధ్యక్షులు ప్రస్తుతం నెల్లూరు విజయ డైరీ సభ్యులుకోడూరు శ్రీనివాసుల రెడ్డి (చిన్నబాబిరెడ్డి) ఆధ్వర్యంలో శనివారం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పాలన ద్వారా అభివృద్ధిలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ కృషి చేయడం పట్ల వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వరిగొండ టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 43వ ఆవిర్భావ తెలుగుదేశం పార్టీ ఉత్సవంలో మండల టీడీపీ నాయకులు



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 29

టీడీపీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని రేణిగుంట మండల టీడీపీ నాయకులు ఘనంగా రేణిగుంట ఎన్టీఆర్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట ఘనంగా జరుపుకున్నారు. టిడిపి పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా పేదవాడి పక్షాన నిలిచిన జెండా తెలుగుదేశం జెండా ప్రతి క్షణం తెలుగువారి కోసం నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సిటీ సుబ్రహ్మణ్యం, దేవల రమణ, కాకి భాస్కర్, ఈనాడు నాగేశ్వరరావు, మైనార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు నవాబ్, బుల్లెట్ బాబు, ఒడిమెట్ట కిరణ్, తేజ నాయుడు, చిన్న బాబు, దినేష్ కుమార్, ఎస్.బాబు, హమీదా, తదితరులు పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం"

## టిడిపి నేత కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు రాపర్ల

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 29**

కాంగ్రెస్ పార్టీ విధానాలకు విసిగి వేసారిన ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి గా మారి ఆవిర్భావానికి నోచుకోవడం జరిగిందని ఈదూరుగ్రామానికి చెందిన టిడిపి నేత విద్యావంతులుకోడూరుసాగునీటి సంఘం అధ్యక్షులురాపర్ల మల్లికార్జున ప్రసాద్ చౌదరి (బాబు నాయుడు )పేర్కొన్నారుశనివారం ఈదూరుగ్రామంలోఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు1982 మార్చి 29న పార్టీని ప్రారంభించడం జరిగిందన్నారు 43 సంవత్సరాల సుదీర్ఘకాలంలో పార్టీ ఆటుపోట్లను తట్టుకొని ప్రస్తుతముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అదేవిధంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరె డ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోసంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో కృషి చేయడాన్ని అభినందించారు .కూటమిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో ముందుకు పోతుం దన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు క్రమ పద్ధతిలో అమలవుతున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రావి రవీంద్ర నాయుడు అనిల్ నాయుడురావూరు రమేష్ రెడ్డి ఏ దయాకర్ రెడ్డి ఒట్టిగుంట రమణయ్య నాయుడు మోచర్ల మధు మద్దిన శ్రీనివాసులు నాయుడు కైతేపల్లిసుధీర్ కె కస్తూరి నాయుడు ఇనకల్లుసునీల్ వెంపులూరు మనోజ్ ఎంబెటిమస్తానయ్య సౌజర్లశ్రీనివాసుల రెడ్డి రావి భూపేంద్ర నాయుడుఈ దూరుటిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# ఉపాధి నిధులు మింగేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై కేసులను నమోదు చేయాలి

## డ్రామా పీడీ శ్రీనివాస ప్రసాద్......

**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 29.**




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఆ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డ్రామా పీడీ, శ్రీనివాస ప్రసాద్ ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక లో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 మధ్య ఉపాధి హామీ పథకం కింద మండలంలోని 24 పంచాయతీలలో మొత్తం 637 పనులకు సంబంధించి రూ 11.90 కోట్లు ఉపాధి నిధులు ఖర్చు చేసినట్లు చెప్పారు. అయితే గత 12 రోజులుగా సోషల్ ఆడిట్ బృందం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సేకరించిన పూర్తి సమాచారాన్ని ప్రజావేదికలో నివేదించారు. పలు గ్రామాల్లో చనిపోయిన వారి పైన, దూర ప్రాంతాల్లో ఉంటున్న వారి పైన, ఉద్యోగస్తులపైన మస్టర్లు నమోదు చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు. మరి కొన్ని ప్రాంతాల్లో బినామీ పేర్లతో ఏటీఎం కార్డులను రూపొందించుకుని ఉపాధి నిధులు దోచుకున్నట్లు గుర్తించామన్నారు. వీటిపై పరిశీలించిన పిడి శ్రీనివాస ప్రసాద్ నిధుల స్వాహా చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో ఉపాధి హామీ ఎపిఓ దయానంద్ రూ1.26 లక్షలు వివిధ ప్రాంతాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ లు రూ 1.29 లక్షలు రికవరీ చెల్లించాలని ఆదేశించారు. అలాగే తల్వాయిపాడు ఫీల్డ్ అసిస్టెంట్ 34,000, శిరసునంబేడు ఫీల్డ్ అసిస్టెంట్ 11000, చెంబెడు ఫీల్డ్ అసిస్టెంట్ 13000 ఇలా ఒక్కొక్కరుగా తమ రికవరీలు చెల్లించాలని ఆదేశించారు. నిధులు స్వాహా చేసి విధుల నుంచి తప్పించుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. గోకులం షెడ్లు పూర్తిచేసి మూడు నెలలు గడుస్తున్నా నిధులు కేటాయించలేదని జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్ పిడికి ఫిర్యాదు చేశారు. అలాగే దొంగ మస్టర్లు వేసుకొని ఉపాధి నిధులు తినేసారంటూ చింతపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పరుశురాం పీడికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ప్రిస్కిల్లా, ఏ పి డి ప్రేమ్ కుమార్, ఏపీవో దయానంద్ ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి పన్ను వేయాల్సిందే



## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణసాగరం మార్చి 29**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇంతవరకు పన్నులు లేని నివాసాలను గుర్తించి, వాటికి పన్నులు వేసే విధంగా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు.మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో శనివారం 12 సచివాలయాల అడ్మిన్లతో మున్సిపల్ చైర్మన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంతవరకు పన్నులు లేని నివాసాలను గుర్తించాలన్నారు. ఆ గృహ యజమానులతో మాట్లాడి మున్సిపాలిటీకి పన్నులు చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. సరైన డాక్యుమెంట్లు లేకపోయినప్పటికీ, మున్సిపల్ కార్యాలయంలో గృహ యజమానులు సంప్రదిస్తే, పనులు వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పన్నుల విధానం అందరికీ ఆమోదయోగ్యంగా పారదర్శకంగా ఉంటుందన్నారు. ఇంటికి పన్ను లేకపోతే జరిగే నష్టాలను కూడా గృహ యజమానులకు సచివాలయ సిబ్బంది వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్. ఆర్ ఐ ప్రదీప్ కుమార్.Ae కోటేశ్వరరావు. AE. Y మాధవరావు. మరియు సచివాలయ అడ్మిన్లు పాల్గొన్నారు.

# జెన్నెపోగు అచ్చయ్యకు నివాళులర్పించిన వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 29**

కనిగిరి మండలం చాకిరాల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన జెన్నెపోగు అచ్ఛయ్యా మరణించిన విషయం తెలుసుకొని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి శనివారం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి,ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ కటికల వెంకటరత్నం,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,గొల్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, దేవర రమణయ్య, వంటిపెంట పిచ్చిరెడ్డి, లింగాల రామకృష్ణ,గంజి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఓజిలిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



## మండల పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు ఆధ్వర్యంలో కేక్, జెండా ఆవిష్కరణ

**స్వర్ణ సాగరం ఓజిలి మార్చి 29:**

ఓజిలి బస్టాండ్ సెంటర్ లో టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం జెండా ఆవిష్కరణ చేసి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం, జై జై చంద్రబాబు, నినాదాలు చేశారు. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, స్వీట్లు పంచుకొని ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు కంకణాల ప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, ధనుంజయ రెడ్డి, డాక్టర్ దారా. అంకయ్య, దాసరి నిరంజన్, దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, ప్రకాష్ నాయుడు, రఫి, ఖలీల్, కోటీ, సుబ్రమణ్యం రాజు, ఉదయ్, కమలాకర్, ఎల్లు గురుమూర్తి, అల్లాబక్షు, సూరి రెడ్డి, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మడకం లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం

**పోలవరం/మార్చి 29, (స్వర్ణ సాగరం) :**



ఈ రోజు తెలుగుదేశంపార్టీ 43 వ ఆవిర్బవ దినోత్సవం సందర్బంగా పోలవరం పట్టణం లో సినియర్ టీడీపీ మహిళా నాయకురాలు మడకం లక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టీడీపీ పసుపు జెండా ఎగరేశారు. ఈ కార్యక్రమం లో తెలుగింటి ఆడపడుచులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో మడకం లక్ష్మి మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ వచ్చాకే మనం అభివృద్ధి చెందామని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ అన్న నందమూరి తారక రామారావు గారు ప్రజల్ని చైతన్య వంతులు చేసిన మానవ రూపం లో వున్న దేవుడు అన్నారు... జై చంద్రబాబు.. జై తెలుగుదేశం. జోహార్ అన్న ఎన్టీఆర్.అంటూ నినాదలు చేసిన ఆడపడుచులు.

# బైకుపై మృతదేహంతో నిరసన



**కొయ్యలగూడెం స్వర్ణ సాగరం**

కొయ్యలగూడెం మండలం ఎర్రంపేటకు చెందిన దార్ల హేమ దుర్గా ప్రసన్నను (31) గంగన్నగూడెం గ్రామానికి చెందిన మోదుగ సాయి బలవంతంగా లోపర్చుకొని ఆమెతో ఏకాంతంగా ఉన్న వీడియోలను ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడు అనంతరం చనిపోదామని నిర్ణయించుకొని ఆమెకు పురుగుల మందు పట్టించాడు. మరొసారి పురుగుల మందు పట్టించగా ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది దీంతో మహిళా మృతదేహాన్ని సాయి ఇంటికి బైకుపై తీసుకెళ్లారు

# కుప్పాల మురళి ఆధ్వర్యంలో టిడిపి జండా ఆవిష్కరణ



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 29**

తెలుగుదేశం పార్టీ 42వ సంవత్సరలు పూర్తి చేసుకుని 43 వ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా బంగారుపాళ్యం మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి మంగళపల్లి సర్పంచ్ కుప్పాల మురళి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తోటపల్లి గూడూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



## ఉత్సాహంగా టిడిపి శ్రేణులు

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 29**

మండల కేంద్రంలో శనివారం టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివంగత ఎన్ టీ ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నేతలు కూటమిపాలనలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ కార్యదర్శికొడతాం రఘుబాబు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వర్లుస్థానిక సర్పంచ్ చైతన్య కుమార్ మాజీ ఎంపీపీ ఇంగిలాల నిర్మలమ్మమాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య పూనమల్లి రామారావు బి సి సెల్ మండల అధ్యక్షులుతిరువళ్లూరురామసుబ్బయ్య మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోటపల్లి రామ్మోహన్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఊరు రా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 29.**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు ఊరూరా సంబరాలు జరుపుకున్నారు. కొత్తూరు గ్రామం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలు చేసుకున్నారు. బంగారం పేట గ్రామంలో స్థానిక సర్పంచి దేవా రెడ్డి నాగేంద్ర రెడ్డి టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీలపాటూరు గ్రామంలో సర్పంచ్ కందమూడి శివకుమార్ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా చేపట్టారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపిందని పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య వెల్లడించారు. అలనాటి మహానేత కృషి వల్ల తెలుగుగంగ కాలువ ద్వారా గంగ జలాలు పుష్కలంగా అనేక చెరువులకు, నదులకు అందుతున్నాయని తద్వారా సాగునీరు, తాగునీరు సమస్యలు లేకుండా ప్రజలందరూ సంతోషంగా జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, వట్టికుండలా శేఖర్ నాయుడు, మురళి నాయుడు, సిద్దుల నాయుడు, సత్యం రాజు, చంద్రయ్య యాదవ్, శ్రీనివాసులు, బాలయ్య, రామకృష్ణ, రాజారెడ్డి, వేణు రెడ్డి, పరుశురాం, చంద్ర, రవి, సురేష్, మాధవ రెడ్డి, రవి రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రసాద్ నాయుడు, ప్రసాద్ రెడ్డి, రమణయ్య, ఉదయ్, యుగంధర్, హరి నాయుడు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మిక్సిడ్ కాలనీ రోడ్లపై తొలగించని చెత్తాచెదారం మహాలక్ష్మి పురం మిక్స్ కాలనీ వాసుల ఫిర్యాదు



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 29**

మండలంలోని కోడూరు మేజర్ పంచాయతీ బిట్ వన్ మహాలక్ష్మి పురం మిక్స్ కాలనీ రోడ్లపై డ్రైనేజ్ కాలువల నుంచి తీసిన చెత్తాచెదారం బయటకు తరలించకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దాదాపు కాలువల నుంచి తీసిన రోడ్లపై దాదాపు 18 రోజులుగా బయటకు తరలించకపోవడంతో పిల్లలు వృద్ధులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలిపారుకాలనీలో తిరునాళ్ల సందర్భంగా రహదారులు శుభ్రంగా ఉండాలన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కార్యదర్శికి పలుమార్లు చెప్పినట్లు వారు తెలిపారు. కాలువల నుంచి తీసిన చెత్తాచెదారం తిరిగి కాలువలో పడిపోతుందని వారు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంటనే స్పందించి రోడ్లపై ఉన్న చెత్తాచెదారం తొలగించి స్థానిక ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

# కనిగిరి నియోజకవర్గం ప్రజలకు ముందుగా ఉగాది శుభాకాంక్షలు-

## వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 29**



కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలకు కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముందుగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ తెలుగు వారి తొలి పండుగ ఉగాది.షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ నూతన సంవత్సరంలో మీ అందరి జీవితాల్లో కొత్త ఆనందోత్సహాలు నింపాలని,అందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్ల ఆయన తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం




పోలవరం స్వర్ణ సాగరం

బుట్టాయగూడెం మండలం లోని కండ్రిక గూడెం, బుట్టాయగూడెం, రెడ్డి గణపవరం, దొరమామిడి, కోయరాజమండ్రి, మంగయ్యపాలెం, అంతర్వేది గూడెం మరియు పలు గ్రామాలలో జరిగిన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం శ్రీనివాసులు కండ్రిక గూడెం బుట్టాయగూడెం గ్రామాలలో పాల్గొన్నారు బొరగం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం పార్టీ స్థాపించిన తరువాత బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ అని తెలుగు జాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకే తన జీవితము అంకితమని అన్న నందమూరి కి తారకరామారావు స్థాపించిన పార్టీ ని శ్రీ నారా చంద్రబాబు నాయుడు మహా వృక్షం విస్తరింప చేశారు తెలిపారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, మనెల్లి బాలు, దెయ్యాల. కృష్ణమోహన్, బడిశా ముత్యాలరావు, మొడియం సింగరాజు పాయం.అరుణ్, మడకం రామకృష్ణ, బొబ్బర ఎలీషా, చిలకమూడి సుధాకర్, నల్లూరి కృష్ణమోహన్, కలగర రాము, కుందుల శ్రీను, పసుమర్తి భీమేశ్వరరావు, మందపాటి మోజేష్, మాటూరు ముసలయ్య, వరకా కృష్ణంరాజు, మాణికుల శ్రీను, పైడా వసంతరావు, సుంకర వెంకట్రావు, ముమ్మిడివరపు రమణ పుసులూరి అచ్యుతరావు, గన్నిన సూరి చంద్రం, గండ్రల జాన్, గన్నిన సత్యనారాయణ, నాగేశ్వరావు గార్లు తదితరులు పాల్గొన్నారు

# రూ 6.24.000 అమరాపురం సంత మార్కెట్ వేలం..

అమరాపురం స్వర్ణ సాగరం మార్చి 29



అమరాపురం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శనివారం అమరాపురం పంచాయతీకి సంబంధించి వారపుసంత,మటన్ మార్కెట్, దినసరి సంత కు పంచాయతీ సర్పంచ్ వాగేష్ ఈఓఆర్డి నాగముని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాట అమరాపురం గ్రామానికి చెందిన చిత్ర శేఖర్ అనే వ్యక్తికి వారపు సంత 2.1500 రూపాయలు వేలంపాట కాగా అదే గ్రామానికి చెందిన జోగప్పకు మటన్ మార్కెట్ 77,000 రూపాయలకు వేలంపాట అయింది.అదేవిధంగా దినసరి సంత మార్కెట్ కూడా చిత్ర శేఖర్ కు 80.000 రూపాయలకు వేలంపాట నిలిచింది అదేవిధంగా మంజునాథ అనే వ్యక్తికి రోజు వాహనాల వసూలు వేలంపాట 2.52.000.మొత్తం ఈ మూడు కలిపి 6,24 000 రూపాయలు పంచాయతీకి ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వేలంపాట దారులు పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరాపురంలో ఘనంగా ఎన్టీఆర్ ఆవిర్భావ దినోత్సవం..

అమరాపురం స్వర్ణ సాగరం మార్చి 29



మండల కేంద్రమైన అమరాపురంతో సహా మండలంలోని అన్ని గ్రామంలో శనివారం ఘనంగా ఎన్టీఆర్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కన్వీనర్ గణేష్ అదేవిధంగా మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి,మాజీ కన్వీనర్ శివరుద్రప్ప,మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా పీర్ రాధిక వైన్స్ యజమాని ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో అమరాపురంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా వివిధ గ్రామాల్లోనూ ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మీనాక్షి రామిరెడ్డి కృష్ణమూర్తి,టిడిపి నాయకులు దయానంద,టిడిపి యువ నాయకులు శివకుమార్, మద్దనకుంటరఘు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఒక వి ఆర్ ఓ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి మార్చి 29:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారం లో భాగంగా పరిష్కారమైన అర్జీదారుల స్పందనను ఐ వి ఆర్ ఎస్ ద్వారా సేకరిస్తోంది. . సమాచార సేకరణలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులు అందడంతో ఇందుకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్షేత్ర స్థాయి లో విచారణకు ఆదేశించారు.. జారీచేశారువిచారణ లో ఫిర్యాదులో కనపరచిన విషయాలు వాస్తవాలను తెలియడం జిల్లాలో నలుగురు వి ఆర్ ఓ లను సస్పెండ్ చేస్తూ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా బైరెడ్డిపల్లి మండలంలోని లక్కనపల్లి చెందిన వీఆర్వో వెంకటేష్ సస్పెండ్ చేసినట్లు ఒక పాఠం లో తెలియజేశారు.

# ఎంపీ కార్యాలయంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

ఏలూరు స్వర్ణ సాగరం

ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఏలూరు జిల్లా పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు.

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలిపి, సామాన్యుడి చేతికి పాలన అధికారం ఇవ్వడానికి, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపిస్తున్నట్లు మహనీయులు ఎన్టీఆర్ ప్రకటిం చారని తెలిపారు. తెలుగుజాతికి గర్వకారణమైన, తెలుగువారి జీవనంలో భాగమైన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తు ందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మడి చింతయ్య, పుప్పాల హరీష్, పూజారి నిరంజన్, కిలారపు జగదీష్, కాట్రు బాలకృష్ణ (బాలు), ఆలూరి రమేష్, శాఖమూడి మహేష్, జడ్పీ విశ్రాంత సీఈవో కుమారస్వామి, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

కోట స్వర్ణ సాగరం మార్చి 29




కోట మండలం కోటలో గ్రీన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం ముస్లింలకు రంజాన్ తుఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి రంజాన్ తోఫా నిత్యవసరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడు ప్రతి సంవత్సరం గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ జలీల్ అహ్మద్ వందల మంది పేద ముస్లింలకు రంజాన్ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు.గతంలో కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తున్న సమయంలో గ్రీన్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జలీల్ అహ్మద్ చేపట్టిన సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.గూడూరు ఏరియా ఆసుపత్రిలో కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్ కొరత ఉండడంతో వెంటనే స్పందించిన జలీల్ అహ్మద్ గ్రీన్ ఫౌండేషన్ ద్వారా ఆక్సిజన్ సిలిండర్ లను ఆసుపత్రికి అందించి ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారని,నిరుపేదలకు ఆరోగ్య సమస్యలు ఉన్న,నిరుపేదల చదువుకు ఏదైనా అవసరం ఉన్న వెంటనే స్పందించి గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి చేయూతనిస్తున్నా జలీల్ అహ్మద్ సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారపు సంతలో వడదెబ్బ నివారణ తెలిపిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 29



రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బంది రేణిగుంట వారపు సంత నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బంది వడదెబ్బ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ వేసవి లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గం ల వరకు ఎండ కు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంల లోపే చూసుకోవాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే మాంసాహారం తగ్గించి శాఖాహారం అధికం గా తీసుకోవాలన్నారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లు తో బాటు పండ్ల రసాలు తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ప్రజలకు వడ దెబ్బ పై కరపత్రాలు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంచి పెట్టారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కిరణ్ కుమార్ డిప్యూటీ డెమో, రామాంజనేయ రెడ్డి ఎమ్పి హెచ్ యిఓ (ఎపిడెమిక్ సెల్), కామ రాజు హెల్త్ సూపర్ వైజర్, కృపావరమ్మ విశ్రాంత సిహెచ్ఓ, ఆశాలత, ఉమా మహేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం

## ఐరాల మండలం కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు

ఐరాల మార్చ్ 29 స్వర్ణ సాగరం



తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేదగిరి వారి పల్లి పంచాయతీలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మోతుకురి సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రను తిరగ రాసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. నందమూరి తారక రామారావు ప్రజల పాలిట ఆరాధ్య దైవం అని కొనియాడారు. నందమూరి తారక రామారావు అప్పటిలో చేసినటువంటి అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేదగిరి వారి పల్లి పంచాయతీ లోని కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 29:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బైరెడ్డి పల్లి చేక్ పాస్ట్ కూడలి నందు మండల పార్టీ అధ్యక్షులు బి ఎమ్ రాధా కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు “ ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో మాజీ సర్పంచ్ మాతయ్య

నాగలాపురం -స్వర్ణ సాగరం,మార్చి 29:



ఆడపడుచులకు అండగా నిలిచిన జండా పసుపు జెండా అని టిడిపి ఎస్.ఎస్. పురం మాజీ సర్పంచ్ మాత య్య స్పష్టం చేశారు. శనివారం నాగలాపురం మండలం టీపీ కోట మరియు ఎస్.ఎస్.పురం గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ సర్పంచ్ మాత్తయ్య మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా రాష్ట్రంలో టిడిపి వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం అన్నారు.నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించిన ఆనతికాలములోనే కాంగ్రెస్ను మట్టి కనిపించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు.టిడిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల కోసం అనేక పథకాలు అమలు జరిగిన విషయాన్ని ప్రస్తావించారు.ఇందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం,జనతా వస్త్రాల పంపిణీ,మహిళలకు ఆస్తిలో సమాన వాటా,మాండలిక వ్యవస్థ, తెలుగు గంగ ప్రాజెక్టు వంటివి ఉన్నట్టు వివరించారు.తారక రామారావు స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు.నేడు చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే ప్రభుత్వ సంబంధిత సేవలు క్షణిక కాలంలోనే పొందే వెసులుబాటు వచ్చిందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టిడిపి ఆవిర్భవించిందన్నారు.బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా పసుపు జెండా అన్నారు.అనంతరం పార్టీ శ్రేణుల మధ్య కేకను కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో సత్వేవేడు మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు షాన్భాష,మాజీ సర్పంచ్ జై మనోహర్,ఐ టి డి పి యువ నాయకుడు షేక్ షరీఫ్,లియుకాత్,బషీర్,సాహెప్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం ప్రజలుకు తెలుగు నూతన సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు

## వైసీపీ రాష్ట్రఎస్సి సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంకట రత్నం

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 29



కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖ సంతోశాల తో ఉండాలని వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కటికల వెంకటరత్నం అన్నారు. ప్రజలందరికి విశ్వావసునామ కొత్త తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ పాత, కొత్త సంవత్సరపు చేదు, తీపి, వగరు రుచులను పోలిన ఉగాది పచ్చడిలాంటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో నూతన తెలుగు సంవత్సరంలో అడుగిడుతున్న వేళ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలు,అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని అన్నారు.



## క్షమించండి.. కన్నప్ప వాయిదా తప్పడం లేదు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమా మరోసారి వాయిదా పడింది. వీఎఫ్ఎక్స్ కారణంగా సినిమా రిలీజ్ ఆలస్యం అవుతోందని విష్ణు సోషల్ మీడియాలో వెల్లడించాడు. చెప్పిన సమయానికి రావడం లేదని, అందుకు మన్నించాలని కోరాడు. 'అత్యున్నత విలువలతో కన్నప్ప సినిమాను మీ ముందుకు తీసుకురావాలని మేము ఎంతగానో ప్రయత్నిస్తున్నాం. అయితే కొన్ని కీలక సన్నివేశాలకు ఇంకా వీఎఫ్ఎక్స్ చేయాల్సి ఉంది. దీనికి మరికొంత సమయం పడుతుంది. ఫలితంగా సినిమా రిలీజ్ కాస్త ఆలస్యం అవుతుంది. మీరందరూ పరిస్థితి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. శివ భక్తుడైన కన్నప్ప సినిమా చరిత్రను మీ ముందుకు తీసుకురావడానికి చిత్రయూనిట్ విశేషంగా కృషి చేస్తోంది. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ప్రకటిస్తాం అని ఓ నోట్ షేర్ చేశాడు. విషయానికి వస్తే.. మంచు విష్ణు శివ భక్తుడు కన్నప్పగా నటించాడు. అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతీదేవిగా యాక్ట్ చేశారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, ప్రభాస్, శరత్ కుమార్, మోహన్ లాల్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మించారు. నిజానికి గతేడాది డిసెంబర్‌లో కన్నప్ప రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పుష్ప 2 ఆగమనంతో వెనకడుగు వేసి మార్చికి రిలీజ్ చేస్తామన్నారు. అనంతరం ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అనుకున్న సమయానికి రాలేమంటూ మరోమారు వాయిదా వేశారు.



## పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పూనకాలే..!

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ కనీసం ఏడాదికి అయిన ఒక సినిమా రిలీజ్ చేస్తూ ఉండేవారు. కాని ఆయన రాజకీయాలలోకి వచ్చాక సినిమాల సంఖ్య తగ్గించారు. ఇక ఉపముఖ్యమంత్రి బాధ్యత దక్కించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలు చేస్తారా లేదా అనే సందేహం కూడా అభిమానులలో కలుగుతుంది. అయితే ఇప్పుడు అభిమానులు అందరు కూడా ఓజీ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో తనకిష్టమైన సబ్జెక్ట్ ఓజీ కాగా, ఈ మూవీ 50 శాతం షూటింగ్ ఎన్నికలకి ముందే పూర్తి చేశారట. ఇక ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి ఈ సినిమా కోసం కాల్షీట్స్ కేటాయించడం కష్టం అవుతుంది. హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత ఓజీకి కాల్షీట్లు కేటాయించి సెప్టెంబరులో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మే-జూన్ నెలల్లో 25 రోజుల షెడ్యూల్‌తో షూటింగ్‌ని ముగించాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు ఈ సినిమాని సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుండడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రియాంక మోహన్ నాయికగా నటిస్తోంది. ఇమ్రాన్ హష్మి విలన్. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఓజీ సినిమానే పవన్ కళ్యాణ్ చివరి సినిమానా లేదంటే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కూడా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. సనాతన ధర్మంపై దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రచారం చేయాల్సిన బాధ్యతలు పవన్ కళ్యాణ్‌కి ఉండగా, రానున్న రోజులలో ఆయన మరింత బిజీ కానున్నారట.



## పెళ్లిపై త్రిష హింట్ ఇచ్చిందా

### ఆ పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు!

చెన్నై చంద్రం త్రిష ఇప్పటికి సింగిల్‌గానే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి పీటలు ఎక్కుతుండగా, త్రిష మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. కాకపోతే అప్పుడప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా హింట్ ఇస్తుంది. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు అనేక ప్రచారాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఆమె పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులకి అనేక అనుమానాలు కలిగిస్తూ ఉంటాయి. త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషనల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి, శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది. ఇక ఆ ఫొటోకి ' ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది' అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. త్రిష పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆమె నిజంగా పెళ్లి చేసుకుంటుందా, ఆమె తన అభిమానులకి ఏం చెప్పాలని అనుకుంటుంది. త్రిష పెళ్లికి సమయం ఆసన్నమైందా అని అభిమానులు రకరకాలుగా ముచ్చటించుకుంటున్నారు. ఇక తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించిన త్రిష టాలీవుడ్ లో త్రిష దాదాపు అందరు హీరోల సరసన నటించి మెప్పించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ లతోనే కాకుండా మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. మొన్నామధ్య పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించి మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాతో టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తుంది. ఈ సినిమా తర్వాత త్రిష మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కానుందా అనే అభిప్రాయం అభిమానులలో కలుగుతుంది. 1999లో నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష దాదాపు 15 సంవత్సరాలపాటు హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 70కిపైగా సినిమాల్లో నటించింది ఈ అందాల ముద్దుగుమ్మ. 26 సంవత్సరాలుగా తన కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్న త్రిష చేస్తున్న పలు సినిమాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు త్రిష వయస్సు 41 కాగా, ఆమె ఎప్పుడు పెళ్లి చేసుకుంటుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదటి సినిమాలో త్రిష ఎలాంటి ఫిజిక్‌తో కనిపించిందో ఇప్పటికీ దాన్నే మెయిన్‌టెయిన్ చేస్తుంది.

## ఆ కొద్ది మందిలో నేనున్నా.. అది నా అదృష్టం



కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన 'వాట్ ఇండియా థింక్స్ టుడే' కార్యక్రమంలో గెస్ట్ గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్ గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా "కింగ్ డమ్" విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్ గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్ ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మన దగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి గారు బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా "కింగ్ డమ్" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్ ను మరింత ఎఫెక్టివ్ గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ప్రేక్షకులకు సరికొత్త కథలు చెప్పాలి, టాలీవుడ్ సక్సెస్ లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా. అన్నారు.